ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 28, జూన్ 2026 16 పేజీలు





# గోదావరి ఉప్పెనకు చెక్

## కరకట్ట పనులు వేగవంతం చేయాలి : తుమ్మల

భద్రాచలానికి భరోసా కరకట్ట

యుద్ధప్రాతిపదికన కరకట్ట పనులు

నాణ్యతలో రాజీ వద్దన్న మంత్రి

వరద ముప్పుపై ప్రభుత్వం అప్రమత్తం

ఇరిగేషన్-ఎన్‌హెచ్ సమన్వయంతో పనులు

భద్రాద్రిని కాపాడే రక్షణ గోడ

ప్రాణ, ఆస్తి రక్షణే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి తుమ్మల

**భద్రాచలం, ప్రభాతవార్త :** గోదావరికి 70 అడుగులకు పైగా వరద వచ్చినా భద్రాచలం పట్టణంలోకి నీరు చేరకుండా రక్షణ కల్పించే కరకట్ట విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, జాతీయ రహదారుల శాఖలు సమన్వయంతో పనిచేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు.శనివారం భద్రాచలంలో నిర్మాణంలో ఉన్న కరకట్ట విస్తరణ పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

2వ పేజీలో...

## రూ.38 కోట్లతో వరద రక్షణ



## పునర్నిర్మాణ మహాయజ్ఞం

వేదఘోషల మధ్య భద్రాద్రి పునరుద్ధరణకు శ్రీకారం

ఆగమ శాస్త్రం ప్రకారం పనుల ప్రారంభం

భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు

2027 గోదావరి పుష్కరాల నాటికి పూర్తి లక్ష్యం

భద్రాచలం, ప్రభాతవార్త:
దక్షిణ అయోధ్యగా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులు శనివారం వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా ప్రారంభ మయ్యాయి. ఉదయం 7.30 గంటలకు వేద పండితుల ఆశీర్వచనాల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

2వ పేజీలో...



## గ్రామీణ రవాణా సౌకర్యాలే లక్ష్యం..

రూ. 16.13 కోట్ల పనులకు శంకుస్థాపన..

కూసుమంచి మండలంలో బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు శ్రీకారం

వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

చిరుజల్లుల మధ్యే దుబ్బతండా, లాల్‌సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన మంత్రి పొంగులేటి

కూసుమంచి, జూన్27 (ప్రభాతవార్త )
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొనే రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి, చిరుజల్లులను సైతం లెక్కచేయకుండా దుబ్బతండా, లాల్‌సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో మొత్తం రూ. 16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..



2వ పేజీలో...



2వ పేజీలో...

## సీఎం సభ ఆగేనా..? సాగేనా..?

పొంచి ఉన్న వరుణ గండం

మూడు రోజులు పాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడి

దాదాపుగా సీఎం సభ వాయిదా పడే అవకాశాలు ఉన్నట్లు అనుమానాలు

రాత్రింబవళ్లు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

వాయిదా పడితే జులై 7 ,8 తేదీలలో సభ జరిగేందుకు అవకాశాలున్నట్లు అంచనా

చింతకాని ప్రభాతవార్త జూన్ 27
వర్షాకాల రైతు భరోసా నిధులను రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి




2వ పేజీలో...

## ఆ కాంట్రాక్టు ఉద్యోగికే ఎందుకు డిప్యూటేషన్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వింత పోకడ

ఎన్ని విమర్శలు వస్తున్నా అదే వైఖరి

ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగార్థులు

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:
జిల్లా వైద్యారోగ్యశాఖలో గత కొంతకాలంగా ఒక వింత వైఖరి అమల్లో ఉంది. జిల్లాలో పీహెచ్ సి స్థాయి నుంచి జిల్లా ప్రధాన ఆస్పత్రి వరకు కొత్త నియామకాల సమయంలో జిల్లా వైద్యారోగ్య శాఖకు సంబంధం లేని టీజీ సాక్స్ కు చెందిన ఓ కాంట్రాక్టు ఉద్యోగిని ఆ నియామకాల వరకు డిప్యూటేషన్ పై డిఎంహెచ్ఓ ఆఫీస్ కి తీసుకుంటున్నారు. ఆ కాంట్రాక్టు ఉద్యోగి టి జి సాక్స్ లో భాగమైన జిల్లా డాప్ క్యూలో పనిచేస్తాడు. అతను ఆ శాఖలోని పనుల కంటే జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో

# పునర్నిర్మాణ మహాయజ్ఞం

## మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, భద్రాద్రిని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.540 కోట్ల అభివృద్ధి ప్రణాళికను రూపొందించిందన్నారు. తొలి విడతగా రూ.350 కోట్లు విడుదల కాగా, ప్రస్తుతం రూ.200 కోట్లతో పునరుద్ధరణ పనులు ప్రారంభించామని తెలిపారు. మాడవీధులు, భక్తుల సౌకర్యాలు, ఆలయ పరిసరాల అభివృద్ధితో భద్రాద్రిని టెంపుల్ సిటీగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు.

భక్తుల దర్శనానికి ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేసిన ఆయన, నిత్యకైంకర్యాలు, పూజలు, సేవలు యథావిధిగా కొనసాగుతూనే నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2027 జూన్‌లో ప్రారంభమయ్యే





గోదావరి పుష్కరాల నాటికి మొత్తం పనులు పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన భద్రాచల ఆలయం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి నిలువెత్తు చిహ్నమన్నారు. ఆగమ శాస్త్ర నిబంధనలకు అనుగుణంగా, ఆలయ పవిత్రతకు ఏమాత్రం భంగం కలగకుండా ప్రతి నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ పనుల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం, క్యూ లైన్లు, తాగునీరు, పరిశుభ్రత, భద్రత వంటి అన్ని అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదరరావు, ఇరిగేషన్ ఈఈ జానీ, డిప్యూటీ తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ పూణెం కృష్ణ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, వేద పండితులు, దేవస్థానం, ఇంజినీరింగ్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆ కాంట్రాక్టు ఉద్యోగికే ఎందుకు డిప్యూటేషన్

## మొదటి పేజీ తరువాయి..

పనులు ఎక్కువగా చేస్తుంటాడు. ఇది గత కొంతకాలంగా నిరంతరం సాగుతూనే ఉంది. అయితే అవసరమైనప్పుడు డాప్ క్యు లోని తనకంటే పైవారు చేయవలసిన పనులు కూడా అవసరాలు , ప్రయోజనాల నిమిత్తం తానే చేస్తుంటాడు. అయితే ఈ విషయంపై డాప్ క్యు లోని తనకంటే పైవారు ఏమీ చేయలేక మిన్నకుండి పోతున్నారు. దానికి కారణం గతంలో ఇలాంటి వ్యవహారంపై హైదరాబాద్ స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు, రాజకీయ నాయకులతో తనపై ఫిర్యాదు చేసిన వారిని వేధింపులకు గురి చేసినట్లు సమాచారం. దీంతో ఆ శాఖలోని సదరు ఉద్యోగిపై ఎవరూ నోరు మెదపలేని పరిస్థితి. ఈ విషయాలన్నీ గతంలో ఇక్కడ పనిచేసిన జిల్లా వైద్యారోగ్య శాఖలోని ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వదిలేశారని ఆ శాఖలో పనిచేసే ఉద్యోగులు చెప్పుకుంటున్నారు. దీంతో సదరు కాంట్రాక్టు ఉద్యోగి తనకు ఎదురులేదన్నట్టుగా ప్రవర్తి ఇస్తున్నాడని చెప్పుకుంటున్నారు. జిల్లా వైద్యాశాఖలో గతంలో అనేకసార్లు కొత్తగా అటెండర్ స్థాయి నుంచి మెడికల్ ఆఫీసర్ల వరకు ఉద్యోగ నియామకాల ప్రక్రియ జరిగినప్పుడు ఆ పనులు చేయడానికి అంటూ సదరు కాంట్రాక్టు ఉద్యోగినే డిప్యూటేషన్ పద్ధతిపై తీసుకెళ్తున్నారు. ఈ కాంట్రాక్ట్ ఉద్యోగి తనకున్న ఈ వెసులు బాటుతో ఉద్యోగార్థుల దగ్గర నుంచి మీకు ఉద్యోగాలు ఇప్పిస్తాను అని చెప్పి భారీగా దండుకున్నట్లుఆరోపణలు వున్నాయి.ప్రస్తుతం జాతీయ క్షయ నివారణ విభాగంలో ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ సూపర్వైజర్ ఉద్యోగాల నియామకం కొరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొద్దిరోజుల క్రితం ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రక్రియ నిర్వహించడం కోసం అంటూ డాప్ క్యూలో పనిచేసే సదరు కాంట్రాక్టు ఉద్యోగిని వెంటనే డిప్యూటేషన్ పద్ధతిపై తీసుకున్నారు. ఇది వైద్యారోగ్య శాఖలో చర్చనీయాంశమైనప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో ఇతని వ్యవహారం తెలిసిన ఉద్యోగార్థులు దరఖాస్తు చేసుకోవడానికి వెళ్లి ఇవన్నీ సదరు ఉద్యోగి చేస్తుండటంతో ఆశ్చర్యపోయారు. మళ్లీ ఈ ఉద్యోగాలు దక్కాలంటే పైరవీలు చేసుకోవల్సిందేనని సొమ్ములు చెల్లించక తప్పదని వాపోతున్నారు.

**అనుభవం ఉన్నదన్న కారణంతోనే తీసుకున్నాం.. ఏవో ..**

డిప్యూటేషన్ విషయం తెలుసుకున్న ప్రభాతవార్త ఏవో ను వివరణ కోరగా సదరు కాంట్రాక్టు ఉద్యోగిని ఈ వ్యవహారంలో అనుభవం ఉన్నదని పని విధానం తెలిసినందున తీసుకున్నామని చెప్పారు. పనిని నిర్వహించ గలిగే సామర్థం ఉన్న ఉద్యోగులను ఎవరి నైనా డిప్యూటేషన్ పై తీసుకునే అవకాశం ఉందని ఏవో తెలియజేశారు. ఉద్యోగ నియామకాల్లో ఎటువంటి అవకతవకలు జరగవని అంతా ఆన్లైన్ పద్ధతిలో నిర్వహిస్తామని ఏవో తెలియజేశారు.

**డీ ఏ పీ సి యూ అనేది మా శాఖ లో అంతర్భాగమే**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి**

ఎయిడ్స్ విభాగం లో కాంట్రాక్టు పద్ధతి లో పనిచేస్తున్న ఉద్యోగికి డిప్యూటేషన్ ఇచ్చారనే విషయం పై జిల్లా వైద్య శాఖ అధికారిని నివరణ కోరగా మీకు ఎవరు చెప్పారు,మా కార్యాలయం లో అంతర్భాగమే డీ ఏ పి సి యు వుంటుందని అన్నారు

# సీఎం సభ ఆగేనా..? సాగేనా..?

## మొదటి పేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి చేతులు మీదుగా రైతన్నలకు విడుదల చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్ లో రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు రైతు ఆశీర్వాద సభను ఏర్పాటు చేసింది...కానీ ఇట్టి సీఎం సభ కు వరుణుడి గండం పొంచి ఉంది ... శుక్రవారం నుంచి వర్షం పడుతున్న నేపథ్యంలో ఈ నెల 28 ,29, 30వ తేదీలలో మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే ఇదిలా ఉండగా 28 ,29 తేదీలలో రైతు మెగా మేళకు ఈ సభ ప్రాంగణం పక్కన 150 రకాల స్టాల్స్ ని ఏర్పాటు చేశారు ఈ స్టాల్స్ ద్వారా రైతన్నలకు నూతనమైన వరవడిని తీసుకొచ్చేందుకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు ఇప్పటికే 28వ తేదీన జరిగే రైతు మెగా వేళను అధికారికంగా అధికారులు వాయిదా వేశారు ఒకవేళ రాగల 24 గంటలలో భారీ వర్షం కురిస్తే తప్పకుండా సీఎం సభ వాయిదా పడుతుందని అధికారులు ఒక అంచనాకు వచ్చారు ఒకవేళ వాయిదా పడితే వచ్చే నెల జులైలో 7 లేదా 8వ తేదీన సీఎం సభ ఉంటుందని ప్రాథమికంగా అధికారులు అంచనా వేస్తున్నారు ..చిత్తడి.. చిత్తడిగా మారిన సీఎం ప్రాంగణం...శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి సీఎం ప్రాంగణం మొత్తం చిత్తడి చిత్తడిగా మారిపోయింది భారీ వర్షం పడటంతో శనివారం ఉదయం కూడా ఒక మోస్తర వర్షం రావడంతో సీఎం ప్రాంగణంలో నీళ్లు నిలిచాయి నీళ్లు ఉన్నప్పటికీ బురదలోనే సభ ఏర్పాట్లను అధికారులు ముమ్మరంగా చేయుస్తున్నారు... అంతా గోతులలో బురదమయం కావడంతో కాస్త పనులు ఆలస్యం అవుతున్నాయి దీన్నిబట్టి చూస్తే సీఎం సభ సాగేనా.... ఆగేనా అనే కోణాముల్లో పలు అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి.... ఏది ఏమైనాప్పటికీ వరుణుడు దేవుడు కనికరిస్తే తప్ప సీఎం సభకు అంతరాయం ఏర్పడటం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు...

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన బాణాపురం పంచాయతీ కార్యదర్శి

**ముదిగొండ ప్రభాతవార్త జూన్ 27:**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ్మిశెట్టి సురేష్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కాడు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన స్థలంలో చిన్న షెడ్ నిర్మించేందుకు ఇంటి నంబర్, బిల్డింగ్ పర్మిషన్ మంజూరు చేయించేందుకు పంచాయతీ కార్యదర్శి తమ్మిశెట్టి సురేష్ రూ.25 వేల లంచం డిమాండ్



చేసినట్లు సమాచారం. ఫిర్యాదుదారుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో రైతు వేదిక వద్ద ఉచ్చుపన్ని, లంచం స్వీకరిస్తున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ దాడికి ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యం లో జరిగింది. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# గోదావరి ఉప్పెనకు చెక్

## మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా మాట్లాడుతూ, 1986 గోదావరి జలప్రళయం తర్వాత నిర్మించిన కరకట్ట భద్రాచలం పట్టణానికి శ్రీరామరక్షగా నిలిచిందని గుర్తు చేశారు. ఆ కరకట్ట కారణంగానే గతంలో అనేక వరదల నుంచి పట్టణం రక్షణ పొందిందన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కరకట్ట విస్తరణ కోసం రూ.38 కోట్లు మంజూరు చేసిందని, పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. కరకట్టపై జాతీయ రహదారి వంతెన డిజైన్ ఖరారులో ఆలస్యం వల్ల కొంత జాప్యం జరిగినప్పటికీ ప్రస్తుతం ఎలాంటి అడ్డంకులు లేవన్నారు.రాబోయే వర్షాకాలం, గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకుని అధికారులు నిర్లక్ష్యానికి తావులేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వరదల సమయంలో భద్రాచలం, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఇంజినీర్లకు స్పష్టం చేశారు.మంత్రి వెంట పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఇరిగేషన్, జాతీయ రహదారుల శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామీణ రవాణ సౌకర్యాలే లక్ష్యం..

## మొదటి పేజీ తరువాయి..

వర్షాకాలంలో తండాలు, గ్రామాల ప్రజలు బురద రోడ్లు, ఉధృతంగా ప్రవహించే వాగుల కారణంగా పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారులు, వంతెనలు నిర్మించడం ద్వారా ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు అత్యవసర సేవలు, విద్య, వ్యవసాయ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉంటుందని అన్నారు. వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ఆగవని స్పష్టం చేశారు. అధికారులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పర్యటనలో భాగంగా మొగ్గాని దుబ్బతండా గ్రామంలో జెడ్పీ రోడ్డు గొగ్గెల్లపల్లి నుంచి దుబ్బతండా వరకు రూ. 2.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే జెడ్పీ రోడ్డు నుంచి కొత్తూరు-ఎర్రగడ్డ తండా మీదుగా దుబ్బతండా వరకు రూ. 4.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లాలింగ్ తండా నుంచి నేరేడువాయి వరకు రూ. 2.03 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీళ్ల చెరువు గ్రామంలో జీళ్లచెరువు మీదుగా కొండాపురం నుంచి మోటాపురం వెళ్లే ప్రధాన రహదారిపై రూ. 7.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రెండు వంతెనల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, పిడి హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వసనీయత కోల్పోతున్న ప్రభుత్వం

**మీడియా సమావేశంలో సి.పి.ఐ నేత బాగం**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త**



ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం రైతులకు సంబంధించిన సంక్షేమ పథకాలు సంపూర్ణంగా పూర్తిచేయక పోవడంతో రైతుల్లో ప్రభుత్వం పట్ల విశ్వసనీయత సన్నగిల్లుతున్నదని సి.పి.ఐ నేత,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. రైతుల్లో ఉన్న అసంతృప్తి ఆగ్రహంగా మారక ముందే రైతులకు సంబంధించిన పథకాలను పూర్తిచేయడంతోపాటు,ఖమ్మం జిల్లాలో అతి పెద్ద జనవనరులుగా వున్న సీతారామ ప్రాజెక్టు ఎప్పటి లోగా పూర్తిచేస్తారో రైతు ఆశీ ర్వాద సభ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ సి.పి.ఐ గోదావరి నీటిని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు అందించాలని అనేక చారిత్రక సమరశీల పోరాటాలను నిర్వహించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు ప్రారంభమైందని, ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తరువాత అది సీతారామ ప్రాజెక్టుగా రూపాంతరం చెందిందన్నారు. రూ.11300 కోట్ల అంచనాలతో ప్రారంభమైన సీతారామ అంచెలంచెలుగా పెరిగి నిర్మాణం వ్యయం 19365 కోట్లకు చేరిందని ప్రభుత్వాలు మారుతున్నాయని సీతారామ పూర్తికావడం లేదన్నారు. కొన్ని ప్యాకేజీలలో పనులు ఇంకా ప్రారంభం కాలేదని పంటకాలువల తవ్వకాలకు ఇటీవలే టెండర్లు పూర్తిచేశారని హేమంతరావు తెలిపారు. కాంగ్రెస్ మూడు బడ్జెట్లలతో కలిపి రూ.1000 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. పూర్తిస్థాయిలో బడ్జెట్టు కేటాయించి కాలయాపన లేకుండా సీతారామాను పూర్తి చేసి ఏడు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని సి.పి.ఐ ఖమ్మం జిల్లా సమితి పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నాయం కమ్యూ నిజమే

**ప్రపంచ దేశాలకు పెద్ద శత్రువు సామ్రాజ్యవాద శక్తులే..**

**గ్లోబలైజేషన్ విఫలమై లోకలైజేషన్ ప్రారంభమైంది**

**ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి.**

**తిమ్మారావుపేట గ్రామంలో వైరా డివిజన్ రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభం**

**సీపీఐ(యం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.**

*ఏన్కూరు,జూన్ 27, ప్రభాత వార్త :*

ప్రస్తుత అంతర్జాతీయ సామాజిక..ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో ప్రపంచ దేశాల శాంతికి..సమగ్ర అభివృద్ధికి సామ్రాజ్య వాద శక్తులే అతిపెద్ద ప్రమాదంగా మారాయని..ఈ దోపిడీ వ్యవస్థకు ఏకైక ప్రత్యామ్నాయం కమ్యూ నిజమేనని సీపీ ఐ(యం)ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా గ్లోబలైజేషన్ (ప్రపంచీకరణ) విధానాలు పూర్తిగా విఫలమవడంతో ప్రస్తుతం లోకలైజేషన్ (స్థానికీకరణ) ప్రక్రియ ఊపందుకుంటుందని ఆయ న విశ్లేషించారు.ఏన్కూరు మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలోని మోతుకూరి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో సీ పీఐ(యం) వైరా డివిజన్ రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయ కులు గుండాల సత్యనారాయణ రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించగా..జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన తిమ్మారావుపేట సర్పంచ్ గుగులోతు సుమల తను నున్నా నాగేశ్వరరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం జాతీయ..అంతర్జాతీయ పరిస్థితు లు అనే అంశంపై రాజకీయ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ..ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని..దాని నుంచి బయటపడేందుకు అమె రికా నేతృత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలు..ఆర్థిక ఆంక్షలు విధిస్తూ ఇతర దేశాల అంతర్గత వ్యవహారా ల్లో జోక్యాన్ని పెంచుతున్నాయని ఆయన మండిపడ్డారు.దేశీయంగా కేంద్ర ప్రభుత్వం పూర్తి కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తోందని..కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్ట బెడుతోందని ఆయన విమర్శించారు.ఈ ప్రజావ్యతిరేక విధానాల వల్ల కార్మికులు రైతులు..యువత..మహిళలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే పాలకులు మతోన్మాదం..కుల వివక్ష..ద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తూ రాజ్యాంగ వి లువలు..లౌకికవాదం..ప్రజాస్వామ్య హక్కులపై దాడులకు తెగబడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు.ఈ క్లిష్ట పరి స్థితుల్లో పార్టీ శ్రేణులు రాజకీయంగా..సైద్ధాంతికంగా చైతన్యవంతమై..శాస్త్రీయ దృక్పథంతో ప్రజా సమస్యలపై నిరం తర పోరాటాలు నిర్మించాలని ఆయన పిలుపు నిచ్చారు.అదే విధంగా పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు సోమయ్య మాట్లాడుతూ..సమగ్ర అధ్యయనంతో గ్రామాల్లో స్థానిక సమస్యలను గుర్తించి దశలవారీగా ఉద్యమాలను నిర్మించా లని ఆయన పిలుపునిచ్చారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ..రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు ఎ న్నికలకు ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి..అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా వాటిని అమ లు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆయన విమర్శించారు.గత బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజ లు మార్పు కోసం కాంగ్రెస్‌ను గెలిపిస్తే..నేడు ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని ఆయ న ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో ఉపాధి..ఉద్యోగావకాశాలు లేక పేద..మధ్యతరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతుంటే..మరోపక్క నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు అల్లాడుతున్నా పా లకులకు పట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రాజకీయ శిక్షణా తరగతుల కార్యక్రమంలో సీపీఐ(యం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం,జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ,సుంకర సుధాకర్,వివిధ మండల కార్యదర్శులు దొంతెబోయిన నాగేశ్వరరావు (ఏన్కూరు),చెరుకుమల్లి కుటుంబరావు (కొణిజర్ల),కుందన పల్లి నరేంద్ర (సింగరేణి),బాణాల శ్రీనివాసరావు(వైరా రూరల్),అంబటి శ్రీనివాసరెడ్డి(కామేపల్లి), పార్టీ నాయకులు ఏల్పుల రాములు,ఇటికల లెనిన్,కాలసాని సాయి,రేగళ్ళ తిరుమలరావు,షేక్ జానీ,కాత్రేల బిక్షం,భూక్యా లచ్చు,డి విజన్ మండల కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శులు,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.



## .పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి

### మండల వైద్యాధికారి

*కారేపల్లి జూన్ 27 ప్రభావతవార్త*



పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి మండల వ్యాప్తంగాఆదివారం (జూన్ 28) వ తేదీన నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి సురేష్ తెలిపారు. శనివారం కారేపల్లి లో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడంతో పాటు పిల్లల వైద్య నిపుణుల సేవలను కూడా వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం చుక్కలు వేయించుకోలేని పిల్లలకు జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికి వచ్చే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ప్రయాణాల్లో ఉన్నవారు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ల లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలియో కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. అదే విధంగా ఇటుక బట్టీలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇతర పని ప్రదేశాల్లో ఉన్న చిన్నారులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## పల్స్ పోలియో విజయవంతం కోసం తల్లాడ లో ర్యాలీ..

*తల్లాడ జూన్ 27: ప్రభాతవార్త*

పల్స్ పోలియో విజయవంతం చేయాలని తల్లాడలు శనివారం ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు శనివారం స్థానిక రైతు వేదిక నుండి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొనగా ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు మండల వైద్య అధికారి కే ప్రత్యూష ర్యాలీని ప్రారంభించగా పోలీస్ స్టేషన్ మీదగా ఆర్టీసీ బస్టాండ్ వరకు అక్కడినుండి రింగ్ రోడ్ సెంటర్ గుండా ప్లే కార్డు చేత పట్టి పల్స్ పోలియో విజయవంతం చేయాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయతీ కార్యదర్శి ఆర్ హరికృష్ణ ఏపీవో సిహెచ్ కోటయ్య హాస్పటల్ హెచ్ వి తెట్లం భద్రమ్మ పిహెచ్ఎన్ ఝూన్సీ పాల్గొన్నారు






## అనారోగ్యంతో మెడికల్ షాప్ యజమాని శ్రీనివాస మృతి

*కారేపల్లి జూన్ 27 ప్రభాతవార్త*

సింగరేణిమండలం పేరేపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ మెడికల్ షాపు యజమాని బుడిగే శ్రీనివాసరావు (43) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం హైదరాబాదులో మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్ రావు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పేరుపల్లి గ్రామంలో మెడికల్ షాపు నిర్వహిస్తూ అందరితో కలిసి ఉంటాడు. శ్రీను మృతి పట్ల మండల మెడికల్ షాపుల సంఘం సంతాపం తెలిపారు.

## పట్టుబడిన, సీజ్ చేసిన 687 కిలోల గంజాయిని దహనం

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన సుమారు 3 కోట్ల 43 లక్షల విలువ చేసే 687.409 కిలోల ఎండు గంజాయిని కోర్టు ఆదేశాల మేరకు శాస్త్రీయ పద్ధతిలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్



పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు శనివారం తల్లాడ మండలం గోపాల్‌పేటలోని ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ లిమిటెడ్‌లో దహనం చేశారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 29 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిబంధనలు అనుగుణంగా ఈ దహనం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసీపీ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి సాగు చేసినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సి ఐ సర్వయ్య, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 10 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించిన న్యాయస్థానం

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

ఖమ్మం నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 10 మంది వాహనదారులకు స్పెషల్ మొబైల్ కోర్ట్ మేజిస్ట్రేట్ బి.నాగలక్ష్మి ్మ గారు ఒక్కొక్కరికి 10వేలు జరిమానా విధించారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు న్యాయస్థానంలో చార్జీషిట్ దఖాలు చేశారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

SITUATION VACANT

★ Granite Block Marker Required at Khammam Warangal. Good Salary.
granitequartz4@gmail.com
(Ro.No.11879)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# రైతు సంక్షేమం కోసం భూ వరహా యజ్ఞం అభినందనీయం

**- డా.కృష్ణ చైతన్య స్వామిని కొనియాడిన మంత్రి తుమ్మల**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:

భద్రాద్రి పుణ్యక్షేత్రంలోని కల్పవృక్ష నారసింహ స్వామి వారి దివ్య సన్నిధిలో నృసింహ ఉపాసకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భూవరాహ మహాయజ్ఞం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. వ్యవసాయ సంస్కృతి, రైతు సంక్షేమమే ధ్యేయంగా సాగిన ఈ మహాక్రతువులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నేలతల్లిని నమ్ముకున్న ఏ ఒక్క రైతు కంటనీరు పెట్టకూడదని, దేశానికి అన్నం పెట్టే రైతే నిజమైన రాజు అని అన్నారు. రామయ్య నడయాడిన పుణ్యక్షేత్రంలో ఈ యజ్ఞం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. దేశంలోని 32 దివ్య క్షేత్రాల నుండి పవిత్ర మట్టిని సేకరించి, పూజలు చేసి, రైతులకు మృత్తికా ప్రసాదంగా అందించిన డా. కృష్ణ చైతన్య స్వామి సేవలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ పవిత్ర ప్రసాదాన్ని పొలాల్లో జల్లుకోవడం



వల్ల పంటలు పుష్కలంగా పండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, వివిధ పార్టీల శ్రేణులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సర్ విజయవంతానికి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్ )కార్యక్రమాన్ని బూత్ స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించి, విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం భద్రాచలంలోని బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో ఈ కార్యక్రమంపై అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ బీజేపీ బూత్ లెవెల్ ఏజెంట్ ( బి ఎల్ ఎ 2) తమ పరిధిలోని ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా నమోదు ప్రక్రియతో పాటు, మార్పులు, చేర్పులు, తొలగింపులను పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పార్టీ తరపున నియామకమైన బి ఎల్ ఎ2లకు ఆయన చేతుల మీదుగా గుర్తింపు కార్డులను (ఐడి కార్డ్స్ ) పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా సర్ కార్యక్రమ కార్యాచరణ, బూత్ స్థాయి బాధ్యతలు, ఎన్నికల సంఘం నిబంధనలపై నాయకులకు, కార్యకర్తలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా, బీజేపీ బి ఎల్ ఎ ఇంచార్జ్ కుంజా సంతోష్, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, పార్టీ ప్రముఖ నాయకులు నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రాంమోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, బోడ సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వర్లు, ఆవుల సుబ్బారావు, పీసీ కేశవ్, జి వెంకటేశ్వర్లు, గురు సాయి, కనసాని శ్రీనివాస్, పద్మావతి, రామాచారి, పాండు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి ఓటు హక్కును ఎవరూ తొలగించలేరు

**- పారదర్శకంగా జాబితా సవరణ చేపట్టాలి**

**- పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

సారపాక, ప్రభాతవార్త:

ఎవరి ఓటు హక్కును ఎవరు తొలగించలేరని పారదర్శకంగా ఓటర్ జాబితా సవరణ చేయాలని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీలో శనివారం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా చేపట్టాలని అధికారులకు సూచించారు. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి సర్వే చేసేటప్పుడు ఎటువంటి పక్షపాతం లేకుండా, రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి అర్హుడైన 18 సంవత్సరాలు నిండిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో తప్పకుండా నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత, ఇతర ప్రాంతాల నుండి వచ్చి స్థిరపడిన వారు, పేరులో తప్పులు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు తమ ఓటరు వివరాలను బీఎల్ఓ ఇచ్చిన ఫారం ద్వారా లేదా ఓటర్ పోర్టల్ ఈసిఐ గౌట్ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో పరిశీలించి, అవసరమైన సవరణలు చేసుకోవాలని ఎమ్మెల్యే అవగాహన



కల్పించారు. చిరునామా మారిన వారు, ఫోటో మార్చుకోవాలనుకునే వారు, మరణించిన వారి పేర్లు తొలగించాలన్నా ఈ ప్రక్రియలోనే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ విధివిధానాలు, ఫారం 6, ఫారం7, ఫారం8 లపై ప్రజలకు వివరంగా వివరించారు.. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఎంతో కీలకం అన్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడి ఓటును కాపాడేందుకు కట్టుబడి ఉంది. ఎవరి ఓటును ఎవరూ తొలగించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఎస్ఐ ఆర్ ప్రక్రియ 2026 జూలై వరకు కొనసాగుతుందని, ఈ లోపు అర్హులందరూ నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, స్థానిక కాంగ్రెస్ నాయకులు బిఎల్వోలు రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన వార్డు మెంబర్

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్ద నల్లబెల్లి గ్రామపంచాయతీలో వార్డు మెంబర్ గా ఎన్నికైన పూసం దాసు అనే వార్డు సభ్యుడు శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరాడు భద్రాచలంలో జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎమ్మెల్సీ రవీంద్ర కుమార్ తాతా మధు సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరాడు ఈ కార్యక్రమంలో పలువు డివిజన్ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీవారి ఆలయ పునః నిర్మాణానికి భారీ విరాళాలు

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో గల శ్రీవారి ఆలయ పునః నిర్మాణానికి పలువురు దాతలు ఉదారంగా స్పందిస్తూ భారీ విరాళాలు అందజేస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో శనివారం దాతలు తమ విరాళాలను కమిటీకి సమర్పించారు. రావుల లక్ష్మినర్సయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి లక్ష్మిబాయమ్మ, మనుమడు వేణు సుజాత దంపతులు రూ. 50,116ల నగదును అందజేయగా దొంతు సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి సతీమణి విజయలక్ష్మి,కుమారుడు రేవంత్ కుమార్ గుప్త గాయిత్రి సాయిశ్రీ దంపతుల తరపున ఆలయ నిర్మాణానికి రూ. 50,116లను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారు దాతలకు, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ ఆలయ కమిటీ పక్షాన వారిని శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.



## ఓటర్ల సవరణ సర్వేను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ మురళి

దుమ్ముగూడెం ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల



కమిషన్ చేపట్టిన ఓటర్ల సవరణ జాబితా ఎస్ ఐ ఆర్ సర్వే దుమ్ముగూడెం మండలంలో జరుగుతుంది ఇట్టి సర్వేను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిప్యూటీ కలెక్టర్ మురళి దుమ్ముగూడెం మండలంలో శనివారం పర్యటించి పరిశీలించారు లక్ష్మీ ్మనగరం ములకపాడు గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ 114 , 109 పరిధిలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు తొలుత దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో బి ఎల్ ఓ సూపర్వైజర్లు సిబ్బందితో సమావేశం నిర్వహించారు సర్వే ప్రక్రియలో సందేహాలకు తగు సూచనలు చేశారు సర్వే ఫారాలు ఎలాగ నింపాలి ఎటువంటి ఆధారాలు తీసుకోవాలి అనే విషయాలపై సిబ్బందికి తెలిపారు ఈ కార్యక్రమంలో డిటి భరణిబాబు గిరిదావర్లు కల్లూరి వెంకటేశ్వర్లు నరసింహారావు పలువురు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తు చర్యలతో గోదావరి వరదలను ఎదుర్కొందాం

## గోదావరి వరదల సన్నద్ధతపై మంత్రి తుమ్మల సమీక్ష

### అన్ని శాఖలు అప్రమత్తంగా ఉన్నాయి

### జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త**

గోదావరి నదిలో వరదల నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి గోదావరి వరదల సన్నద్ధతపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు వరదల సన్నద్ధతలో భాగంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఈ ఏడాది నుంచి మండల స్థాయిలో తహసీల్దార్ కార్యాలయాల్లో మండల ఎమర్జెన్సీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎలినోవో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

భద్రాచలం పట్టణంలో గోదావరి నీరు చేరకుండా, వర్షపు నీరు వేగంగా నదిలోకి వెళ్లేలా పంపింగ్ మోటార్లను సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పి ఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు,వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, అటవీ, అగ్నిమాపక, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దెందుకూరు గ్రామ పంచాయతీనీ సందర్శించిన అదనపు కలెక్టర్



**మధిర జూన్ 27 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దెందుకూరు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం జిల్లా అదనపూ కలెక్టర్ శ్రీజ ఆకస్మికంగా సందర్శించారు. మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30న మత్కేపల్లి వద్ద ఏర్పాటు చేసిరైతు ఆశీర్వాద భహిరంగ సభ, ఆదివారం సోమవారం రెండు రోజులపాటు నిర్వహించనున్న రైతు మేలాలను విజయవంతం చేసే దిశగా ఆమె పర్యటించడం జరిగింది. ఈ క్రమంలో దెందుకూరు గ్రామానికి వెళ్లి గ్రామంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. రైతు మేళాలలో రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ వాటి వివరాలను వివరించడంతో పాటు వీటిని సందర్శించి పంటల సాగులో మెలకువలు ఇతర వ్యవసాయ పద్ధతులు వ్యవసాయ యంత్రాలు పరికరాల విషయంలో శాస్త్రవేత్తలు వెల్లడించే అంశాలను తెలుసుకోవాలని ఆమె రైతులను కోరారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లిన ఆమె గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ తో పాటు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ ఇతర సిబ్బంది తో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వర్షాకాలం నేపథ్యంలో తీసుకుంటున్న ముందస్తు చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో యం పీ డి వో బీ వెంకటేశ్వర్లు , యం పీ వో ,గ్రామ పంచాయతీ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ , ఏ ఓ సాయి దీక్షి త్ , ఏ ఈ ఓ ప్రవళిక,స్వయం సహాయక గ్రూప్ సభ్యులు, గ్రామస్థులు,పంచాయతీ కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.

## పీఎం శ్రీ నిధుల గోల్ మాల్ వ్యవహారంపై జడ్వో విచారణ

- పాఠశాల సిబ్బంది మధ్య ఆధిపత్య కోరుతూ రోజుకో మలుపు తిరుగుతున్న విచారణ
- ప్రిన్సిపల్ అనుకూల, వ్యతిరేక గ్రూపులుగా అడివి మల్లెల గురుకుల పాఠశాల సిబ్బంది
- ఒకరి మీద ఒకరు ఎత్తుకుపై ఎత్తులేస్తూ విద్యను బోధించాల్సిన సిబ్బంది ఆధిపత్య పోరు కోసం సమయం వృధా
- వైస్ ప్రిన్సిపాల్ పోస్ట్ కోసం తీవ్ర పోటీ



**పెనుబల్లి,ప్రభాతవార్త జూన్ 27 :** మండల పరిధిలోని అడవి మల్లెల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పిఎం శ్రీ నిధుల గల్లంతు వ్యవహారం పై విచారణ శనివారం కూడా కొనసాగింది. వారం రోజుల క్రితం సోషల్ మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా విచారణకు ఆదేశించిన జిల్లా యంత్రాంగం జిల్లా ఆడిట్ అధికారిని గత నాలుగు రోజుల క్రితం విచారణకు పంపగా మండల విద్యాశాఖ అధికారి మండల ఉపాధ్యాయుల ద్వారా ముగ్గురు బృందం ఒక రోజు మొత్తం అనేక రికార్డులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేయడం జరిగింది.అట్టి నివేదికను తమ పై అధికారులకు అందజేస్తామని విచారణ అధికారులు చెప్పడం జరిగింది. అదే క్రమంలో జోనల్ స్థాయి అధికారి అపర్ణ శనివారం అడవి మల్లెల గురుకుల పాఠశాలను సందర్శించి పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థిని లకు అందుతున్న విద్య,ఆహారం,వసతులు అనేక మౌలిక వసతులపై దృష్టి సారించి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాఠశాలలో నిధుల గల్లంతు వ్యవహారంపై సోషల్ మీడియా ద్వారా తమ దృష్టికి వచ్చిందని ఆ ఆరోపణలపై విచారణ చేపట్టేందుకే పాఠశాలకు రావడం జరిగింది అని ఆమె తెలిపారు అనేక రికార్డులను,పాఠశాలలో విద్యార్థిని లకు అందుతున్న వసతులను పరిశీలించడం జరిగిందని,నిధుల గల్లంతు వ్యవహారంపై ఇంకా పరిశీలించాల్సి న అనేక రికార్డులు ఉన్నాయని త్వరలోనే నిధులు గల్లంతయ్యాయ లేదా అనే విషయాన్ని నిగ్గు తెలుస్తామని ఆమె తెలిపారు. గురుకుల పాఠశాలలోని సిబ్బంది మధ్య అధిపత్య పోరు పట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు డార్మటరీలో నేటి సరఫరాపై విద్యార్థిని లు ఫిర్యాదు చేయడంతో సమస్యను వెంటనే పరిష్కరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఏదేమైనా విద్యాబుద్ధులు నేర్పించాల్సి నటువంటి అధ్యాపకులు నిత్యం గ్రూపులుగా ఏర్పడి గొడవలు పడుతుండటంతో విద్యార్థినిల తల్లిదండ్రులు పాఠశాల భవితవ్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకింత అసహనం కూడా వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా వందలాది మంది విద్యార్థినిల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుకుల పాఠశాల నేడు ఇలా అంతర్గత కలహాలతో బజారుకెక్కడంపై తల్లిదండ్రులు అనేక మంది పెద్దలు పరిసర గ్రామాల ప్రజలు నొచ్చుకుంటున్నారు. ఇకనైనా అధికార యంత్రాంగం దృష్టి పెట్టి సమస్యకు కారణమైన సంబంధిత సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వందలాది మంది విద్యార్థినిల భవిష్యత్తు పట్ల శ్రద్ధ చూపాలని కోరుతున్నారు

## బౌండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రూ.25,000 జరిమానా

**పాల్వంచ, జూన్ 27 ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, నేరాలకు పాల్పడే నేరస్థులపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల కఠిన చర్యలు, బూర్గంపాడు మండలం లక్ష్మీ మ్మపురం గ్రామానికి చెందిన అవుల వెంకటరెడ్డి (తండ్రి: దివంగత రామసుబ్బారెడ్డి), లారీ మరియు జేసీబీ యజమాని, గతంలో బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అతని చట్టవిరుద్ధ కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకుని, 20052026న అతడిని నివారక చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకుని, గౌరవనీయ మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, బూర్గంపాడు వారి ఎదుట హాజరుపరిచి, ఆరు నెలలపాటు సత్ప్రవర్తన పాటించాలని బౌండ్ ఓవర్ చేశారు. అయితే, బౌండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘిస్తూ 05062026న పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.229/2026లో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్లు 318(4), 329(3), 303(2), ప్రజా ఆస్తుల ధ్వంస నిరోధక చట్టం (పిడిపిపి ఆక్ట్) సెక్షన్3 కింద నమోదైన కేసులో ఏ 2 నిందితుడిగా పాల్గొన్నాడు. దీంతో, బౌండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు అతనిపై రూ.25,000/ జరిమానా విధించి, వసూలు చేయడం జరిగింది. బౌండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై, అలాగే చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే నేరస్థులపై కఠిన చర్యలు కొనసాగుతాయి పోలీసులు హెచ్చరించారు.

## సిపిఐ ఎమ్మెల్యే కూనంనేనితో పాటు,ఇతర వామపక్ష నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి.....

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు.ఆదినారాయణ....

**వేంసూర్,జూన్ 27,ప్రభాతవార్త:** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం



శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని.సాంబశివరావుతో పాటు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్ మాస్ లైన్ ఇతర హోంపక్ష పార్టీ నాయకుల ను అక్రమంగా అరెస్టు చేయటానికి తీవ్రంగా ఖండిస్తున్నట్టు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు.వేంసూర్ మండలం అమ్మపాలెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పేదలకు ఇళ్ల స్థలాల కోసం హనుమకొండలో ఆందోళన నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని.సాంబశివరావు తోపాటు ఇతర వామపక్ష వామపక్ష నాయకులనుఅని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్రంలో పేదలు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధమనకాండ మానుకోవాలని అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేసి పేదలకు ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఎందరమైళ్ళు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు షేక్.రంజాన్ బి,మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కర్రి రాజమ్మ,లోకా సామ్రాజ్యం పిల్లి.బుచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

## అలంకారప్రాయంగా రైతు వేదికలు

- ముఖ్యమంత్రి ఆదేశాలను సైతం ఖాతరు చేయని అధికార యంత్రాంగం
- మొక్కుబడిగానే రైతు వేదికలో విత్తన పంపిణీ కార్యక్రమం

**పెనుబల్లి,ప్రభాతవార్త,జూన్ 27:** ప్రభుత్వం రైతాంగం సమస్యల పట్ల రైతుల అవసరాల మేరకు సర్వహంగులతో నిర్మించిన రైతు వేదికలు నేడు అలంకారప్రాయంగా మారాయి. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి రైతుల అవసరాలకు ఒక వేదిక నిర్మించడమే కాకుండా ప్రతి రైతువేదికకు ఒక ఏఈఓ ను నియమించి రైతుబంధు నేడు రైతు భరోసా రైతు బీమా రైతులకు అందించి అనేక రకాల సేవలను సకాలంలో అందించే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు నీటి మీద రాతలు లాగానే మిగిలిపోతున్నాయి. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు వేదికల ద్వారా రైతులకు విత్తనాలు అందజేయాలని ఎరువులు అందజేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవి ఆచరణకు నోచుకోవడం లేదు . అదే విధంగా తమ క్లస్టర్ పరిధిలోని రైతులకు అనేక సూచనలు సలహాలు ఇస్తూ రైతు వేదికలో అందుబాటులో ఉండాల్సి న వ్యవసాయ విస్తరణ అధికారులు మొక్కుబడిగా వారానికి ఒకసారి లేదా రెండుసార్లు రైతువేదికలకు తూతూ మంత్రంగా వచ్చి వెళ్తూ కాలం వెళ్లదీస్తున్నారు.

# త్యాగనిరతికి, స్నేహభావానికి ప్రతీక మొహర్రం: కొత్వాల

పాల్వంచ, జూన్ 27 ప్రభాతవార్త:

త్యాగనిరతికి, స్నేహభావానికి, ప్రతీక ముస్లింల పర్వదినం మొహర్రం అని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మొహర్రం సందర్భంగా శుక్రవారం రాత్రి పాత పాల్వంచలోని పీరీల చావిడి వద్ద ఏర్పాటైన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... కులమతాలకతీతంగా, అన్ని వర్గాల ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండీ ఇమామ్, షైక్ ఖాజామియా, షైక్ నిజముద్దీన్ ఎండీ ఇర్షాద్, కరీం, షైక్ యాకుబ్, షైక్ అజమాత్అలీ, షైక్ నజీర్, షైక్ గుమ్ముశావాలి, షైక్ యాకుబ్ అలీ, షైక్ షాకీర్, షైక్ జాకీర్, షైక్ బషీర్,షైక్ సాజిద్, షైక్



యాసీన్, షైక్ పాషి, షైక్ బల్లు, సోను, జమీర్, సమీర్, చోటు, షాహిద్, సమీర్ హుస్సేయిన్, షైక్ షహీద్దుసిన్, షైక్ షకీల్,సందు ప్రభాకర్, బొందిలి రాంబాబు, వనమా చిన్నబాబు, బొందిలి బాలు, అక్కల రాంబాబు, యేటా నాని, మసనం శరత్, కరుకుల సతీష్ పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం...

## - 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి

కొత్తగూడెం టౌన్, జూన్ 27 ప్రభాతవార్త:

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో గల 28వ డివిజన్ రైటర్ బస్తి, గొల్లగూడెం, రైల్వే కాలనీలో ఈరోజు కార్పొరేటర్ జల్లి శ్రీలక్షి మ్మ ఆధ్వర్యంలో సర్ కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని లక్ష్యంతో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎస్ ఐ ఆర్ నమోదు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి కార్పొరేటర్ జల్లి శ్రీలక్షి మ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రసాదించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు,ఓటు హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకొని ఓటును వినియోగించుకోవాలని,ఎస్ ఐ ఆర్ ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా సంపూర్తిగా నింపి సంబంధిత బి ఎల్ ఓ లకు అందజేయాలని, అప్పుడు మాత్రమే ఓటు హక్కు భద్రంగా



ఉంటుందని,ప్రజలకు ఎస్ఐఆర్ ఫారాలు నింపడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యావంతులైన యువకులు ముందుకు వచ్చి సక్రమంగా నింపేందుకు సహాయం చేసేలా చర్యలు తీసుకున్నామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ కృష్ణవేణి,ఏజెంట్లు నవీన్, బంగారి హరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలు

చుంచుపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:

మండలంలోని ఐకేపీ కార్యాలయంలో సెర్ప్ దివ్యాంగుల సమీలిత అభివృద్ధి ఆధ్వర్యంలో శనివారం హెలెన్ కెల్లర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్డీఓ పీడీ విద్యాచందన మాట్లాడుతూ... హెలెన్ కెల్లర్ వైకల్యాన్ని జయించి ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిన మహనీయురాలని అన్నారు. దివ్యాంగుల హక్కులు, మహిళల సాధికారత కోసం ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె జీవితంలో ఉపాధ్యాయురాలు యాన్ సుల్లివన్ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెలెన్ కెల్లర్ జీవిత విశేషాలు, ఆమె సాధించిన విజయాలను వివరించారు. కార్యక్రమంలో ఏపీడీ నీలేష్, డీపీఎం



సురేష్ రెడ్డి, ఏపీఎంలు ఎస్.డి. అహ్మదుల్లా, రాంబాబు, బి. రామకృష్ణ, జిల్లాలోని వివిధ మండలాల అధికారులు, దివ్యాంగులు, ఓబీఎస్లు తదితరులు పాల్గొన్నారు.

# 58వ డివిజన్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమం

## - పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తగూడెం టౌన్, జూన్ 27 ప్రభాతవార్త:

58వ డివిజన్ పరిధిలో ఓటర్ల నమోదు ఎన్యుమరేషన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఏమునూరి శివకృష్ణ పాల్గొన్నారు.డివిజన్ పరిధిలోని 141వ పోలింగ్ బూత్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బండారి రుక్మాంగదర్, మధు, నవీన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బీఆర్ఎస్ పార్టీ నియమించిన బూత్ స్థాయి ఏజెంట్ (బీఎల్ఏ) బాలీ ప్రవీణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు.



# వడ్డీ చెల్లించని రైతులు వెంటనే బకాయిలు చెల్లించాలి

## - సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు

చుంచుపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:



కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో సంఘ చైర్మన్ మండె వీరహనుమంతరావు రైతులకు కీలక సూచనలు చేశారు. సంఘం నుంచి రుణాలు తీసుకుని ఇప్పటికీ వడ్డీ బకాయిలు చెల్లించని రైతులు వెంటనే బకాయిలను చెల్లించాలని ఆయన కోరారు. రుణాలపై నిర్ణీత గడువులోపు వడ్డీ చెల్లించని పక్షంలో అపరాధ వడ్డీ విధించాల్సి వస్తుందని తెలిపారు. అలాగే గడువు దాటిన రుణ ఖాతాలపై సహకార సంఘాల చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 29 నుంచి జూలై 6 వరకు కొత్తగూడెం సహకార సంఘ కార్యాలయంలో సహకార వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షుడు కూచిపూడి జగన్నాధరావు, డైరెక్టర్లు వేల్పుల మల్లేష్, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వరరావు, సంఘ కార్యదర్శి నడికట్టు వెంకటరమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# విధులకు డుమ్మా కొడుతున్న కార్యదర్శి...?

## - ఆఫీస్ వేళల్లో కనబడని అధికారిని

## - రిజిస్టర్ లో మాత్రం ఫుల్ అటెండెన్స్!

## - ఎంపీడీవోకు పంచాయతీ ప్రజల ఫిర్యాదు..

చుంచుపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:



విధి నిర్వహణ సమయంలో పంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేక విధులకు డుమ్మా పడుతుండడంతో పంచాయతీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు ఆఫీస్ వేళల్లో సదరు అధికారిని కార్యాలయ పరిసరాల్లో కనబడకపోవడం, రిజిస్టర్ లో చూస్తే మాత్రం హాజరైనట్లు సంతకం ఉండడంతో పంచాయతీ ప్రజలు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణ సమయంలో సదరు అధికారిని దుమ్మ కొడుతున్నారని, ఏదైనా పని నిమిత్తం కార్యాలయానికి వెళ్తే గంటల తరబడి నిరీక్షి ంచాల్సి వస్తోందని సదరధికారునికి ఫోన్ చేసిన సమాధానం ఉండదని వాపోతున్నారు. విధి నిర్వహణ సమయంలో బయట తిరగడం అదేవిధంగా వేరే జిల్లాకు చెందిన పంచాయతీ సెక్రెటరీ తరచుగా గౌతమ్ పూర్ పంచాయతి కార్యాలయానికి రావడం స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో సదరు అధికారి తీరుపై ఆర్టీఏలో ఫిర్యాదు చేశారని అయినా కానీ ఆమె పనితీరు లో ఎలాంటి మార్పు లేదని వాపోతున్నారు.

## - ఎంపీడీవోకు ఫిర్యాదు...

చుంచుపల్లి మండలం గౌతంపూర్ పంచాయతీ కార్యదర్శి పనివాళ్లలో కార్యాలయంలో ఉండడం లేదని ఆరోపిస్తూ స్థానికులు ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. ఖమ్మం జిల్లా చెందిన ఓ కార్యదర్శి తరచుగా గౌతంపూర్ పంచాయతీ కార్యాలయానికి వస్తున్నారని, కాబట్టి వారు పంచాయితీ పనివేళలో బయట తిరుగుతున్నారని పంచాయతీలో ఈ విధంగా కార్యదర్శి చేయడంవల్ల అభివృద్ధి కూడా జరగడం లేదని ఈ విషయంపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై చుంచుపల్లి ఎంపీడీవోను వివరణ కోరగా... ఇప్పుడే ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, పంచాయతీ కార్యదర్శికి తాను స్వయంగా ఫోన్ చేశానని, మూడు గంటల సమయంలో తను భోజనానికి వెళ్లిన కారణంగా తన రూమ్ కి తాళం వేసి వెళ్ళానని భోజన విరామం తర్వాత మరల విధులకు వెళుతున్నట్లు చెప్పారని అన్నారు అయితే ఈ విషయంపై విచారణ జరిపిస్తానని చెప్పారు. పంచాయతీ సర్పంచ్ ను వివరణ కోరగా... తాను పంచాయతీ, కార్యదర్శి ఇద్దరు మూడు గంటల వరకు కార్యాలయంలోనే ఉన్నామని, పని ముగించుకొని ఆ సమయంలోనే భోజనానికి వెళ్ళామని చెప్పారు. పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.. తనపై కావాలనే కక్ష కట్టి ఇలా చేస్తున్నారని, తన రూమ్లో ఫైల్స్ ఇతర సామాన్లు ఉండడం వల్ల బయటకు వెళ్లిన సమయంలో కచ్చితంగా తాళం వేసి వెళతానని ఒకవేళ అత్యవసరమైతే కార్యాలయానికి వచ్చిన వారు ఖచ్చితంగా తనను సంప్రదిస్తారని తాను ఫోన్ కాల్ లో స్పందిస్తానని అన్నారు. ఈ విషయంపై గతంలో పార్టీలో ఫిర్యాదు చేసి తనను ఇబ్బందుల గురి చేశారని తాను కార్యాలయ పని వేళలో తన సొంత పనుల నిమిత్తం ఎప్పుడు బయటకు వెళ్లలేదని ఈరోజు పని ఎక్కువగా ఉన్న కారణంగా మధ్యాహ్నం మూడు గంటలకు తాను భోజనానికి ఇంటికి వెళ్లాలని ఆ సమయంలో వచ్చిన వారు తన గురించి అడగగా సిబ్బంది సమాధానం ఇచ్చారని ఆయన తన ఇంటికి వచ్చి తాను ఇంటి నుంచి బయలుదేరిన సమయం నుంచి పంచాయతీ కార్యాలయానికి వచ్చేంతవరకు వీడియో తీసి పెట్టడం సరికాదని అన్నారు.



# ధన్యజీవి తూము ప్రకాష్ రావు కలకోట

## - రాయన్నపేట గ్రామాల్లో 43 వర్ధంతి సభలు

## - సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



బోనకల్, ప్రభాతవార్త:

పేద ప్రజల అభ్యున్నతి కోసం , బడుగు బలహీన వర్గాల బ్రతుకు బాగుకోసం , తన సరస్వాన్ని త్యాగం చేసి 43 సంవత్సరాల అవుతున్నా ఇంకా ప్రజలు ప్రకాష్ రావు ను గుర్తుంచుకొని ఆయనను ప్రతి సంవత్సరం గుర్తు చేసుకుంటున్నారంటే ఆయన కన్న ధన్యజీవి మరొకరు ఉండరని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కొనియాడారు. రాయన్నపేట, కలకోటలో జరిగిన తూము ప్రకాష్ రావ్ 43 వ వర్ధంతి సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదట కలకోటలో ని తూము ప్రకాష్ స్మారక స్తూపం వద్దనున్న జెండాను సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ , యంగల రాములు స్తూపం వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, రాయన్నపేట తూము ప్రకాష్ రావు భవన్లో జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పార్టీ పతకాన్ని ఆవిష్కరించారు. స్మారక స్తూపాలకు కార్యవర్గ సభ్యుల తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ... 43 సంవత్సరాలు అయిన ప్రకాష్ రావును ప్రజలు ఇంకా గుర్తు చేసుకొని ఆయన వర్ధంతి ని క్రమం తప్పకుండా, కొనసాగిస్తున్నారంటే ఆయన చేసిన మంచిపనులు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని కనుకనే ప్రకాష్ రావు దన్యజీవి అని ఆయన కొనియాడారు. ప్రస్తుతం మధిర తాలూకా లోని పల్లెలు అభివృద్ధి చెందాయంటే ఆనాడు కమ్యూనిస్టు నాయకులు చేసిన త్యాగాలేనని ఆయన కొనియాడారు. గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యంగా దళితుల అభ్యున్నతి కోసం ఎందరో కమ్యూనిస్టు నాయకులు పోరాటాలు చేశారని, ఆ పోరాటాల కోసం తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. కలకోట ,రాయన్నపేట గ్రామాల అభివృద్ధి చెందడం కోసం, ఆ గ్రామాలలోని దళితులు అభివృద్ధి బాటలో నడవడానికి సమసమాజ రాజ్యం తేవడానికి తూము ప్రకాష్ రావు అమరుడైయ్యాడు అన్నారు. కలకోట, రాయన్నపేట గ్రామాల్లో ఎస్సీ కాలనీల నిర్మాణం కోసం, దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందటం కోసం కలకోట చేపల సొసైటీని దళితులకు చెందేలా ప్రకాశరావు పోరాటం చేశారని, ఆ పోరాటంలో సఫలీకృతుడయ్యాడు అన్నారు. ప్రకాష్ రావు మరణించి నేటికి 43 సంవత్సరాలు అవుతున్న ఈ ప్రాంతాల్లోని ప్రజలు ఆయన ఇంకా గుర్తు ఆయనను పెట్టుకున్నారు అంటే ఆయన త్యాగం ఎంత గొప్పదో ప్రస్తుతం ఉన్న యువత ఆలోచన చేయాలన్నారు. ప్రస్తుత యువత చెడు దారిలు పట్టకుండా ప్రకాష్ రావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని జీవించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ఏనుగు గాంధీ, బెజవాడ రవిబాబు, ఏపూరి రవీంద్రబాబు, బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, జిల్లా సమితి సభ్యురాలు బత్తినేని నీరజ , ప్రకాష్ రావు కుటుంబ సభ్యులు తూము రోషన్ కుమార్ సుజాత, జయప్రకాష్ తేజస్వి, మాతంగి శ్రీనివాస్ రావు, ఏలూరి రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు వల్లేపోయిన జానయ్య, బొమ్మినేని హనుమంతరావు, బొమ్మినేని నాగేశ్వరరావు, శాఖా కార్యదర్శులు ఏలూరి పూర్ణచంద్రరావు, యంగల పెద్ద రమేష్, వల్లబోయిన వీరభద్రం మరిదు ఈశ్వరమ్మ మరీదు వెంకటేశ్వర్లు, బొమ్మినేని కొండలరావు, కొంగర కృష్ణయ్య, మత్స్య శాఖ అధ్యక్షులు బలుగూరీ, అచ్చయ్య, తోటపల్లి యేసు, ఏలూరి పూర్ణ చంద్, యంగల కృష్ణవేణి , ఆకెన పవన్, తదితరులు పాల్గొన్నారు .




# నేటి నుండి పోలియో చుక్కలు..

– బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ స్రవంతి

**బోనకల్, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దరంలో భాగంగాఆదివారం నుంచి పోలియో కార్యక్రమం ప్రారంభించనున్నట్లు బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ వేముల స్రవంతి అన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామాలలో నిర్దేశించిన సెంటర్లలో ప్రతి గ్రామం లో ఏర్పాటు చేయబడిన బూతుల ద్వారా 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. బోనకల్ మండలంలో 29 బూత్ ల ద్వారా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం జరగనున్నదని తెలిపారు. 2669 గుర్తించిన పిల్లలకు నేటి నుంచి పోలియో చుక్కలు వేయనున్నారు. నేడు వేసుకోలేని పక్షంలో సోమవారం, మంగళవారం రోజున ప్రతి ఇంటికి తిరిగి ఆక్టివిటీలో పిల్లలను కవర్ చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు.

# పేద విద్యార్థినికి లాప్టాప్ వితరణ

బోనకల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గోవిందాపురం( ఏ )గ్రామానికి చెందిన భాగం వెంకటరమణ ఇంజనీరింగ్ చదువుతున్న షేక్ ఫకీర్ కుమార్తె షహనాజ్ కి సుమారు 51 వేల రూపాయల విలువచేసే లాప్టాప్ ను అందజేసినారు. శనివ్నార రైతు వేదిక దగ్గర విద్యార్థినికి అందజేసినారు. ఈ సందర్భంగా ఫకీర్ కుటుంబ సభ్యులు భాగం వెంకటరమణ ని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసినారు. అదేవిధంగా గ్రామస్తులు పేద విద్యార్థికి సహాయం చేసిన వెంకటరమణ ను అభినందించినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాగం నాగేశ్వరరావు మేదరమెట్ల నాగేశ్వరరావు షేక్ రజ్జి తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయా నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు

## - స్థలాన్ని పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా

ముదిగొండ, ప్రభాతవార్త: ముదిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయం అభివృద్ధి దిశగా కీలక ముందడుగు పడింది. పాత గ్రంథాలయ భవనం స్థానంలో ఆధునిక సౌకర్యాలతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సహకారంతో ఈ నిర్మాణ పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అలాగే గ్రంథాలయ నిర్మాణం కోసం ప్రభుత్వం రెండు కుంటల స్థలాన్ని కేటాయించింది.ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని పలు గ్రంథాలయాలను సందర్శిస్తూ, వాటి అభివృద్ధికి అవసరమైన చర్యలను సమీక్షి స్తున్నారు.ఈ నేపథ్యంలో ముదిగొండ గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా పరిశీలించారు. నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జే. భాస్కరరావు, సుమలత, శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు ఆశీర్వాద సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు...



**చింతకాని ప్రభాతవార్త:** చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న మెగా రైతు మేళా, రైతు ఆశీర్వాద సభాస్థలి ఏర్పాట్లను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు కమిషనర్, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా లోని రైతు సోదరులు అందరు ఈనెల 28,29,30 న జరిగే మెగా రైతు మేళాను వినియోగించుకోవాలని అన్నారు ప్రజా ప్రభుత్వం రైతు మేళాలో 150 పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారని వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, పాల ఉత్పత్తి సేంద్రియ వ్యవసాయం,వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు పద్ధతులు విలువ ఆధారిత ఉత్పత్తులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి విభిన్న రంగాలకు సంబంధించిన ప్రదర్శనలు రైతులకు అందుబాటులో ఉంటాయని.. ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు సద్వినియోగం చేసుకొని ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని పిలుపు నిచ్చరూ ఆదే విధంగా 30 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని కోరరూ ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అద్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగా జనార్ధన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్,చింతకాని మండల కాంగ్రెస్ అద్యక్షులుకన్నెబోయిన గోపి యాదవ్,మత్కేపల్లి మార్కెట్ డైరెక్టర్ బందేల నాగార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభ విజయవంతంపై విస్తృత ప్రచారాలు

## - పట్టణంలో గ్రామ గ్రామాన సమావేశాలు

మధిర జూన్ 27 ప్రభాతవార్త :

ఈనెల 30న నియోజకవర్గం పరిధిలోని మత్కేపల్లి గ్రామం వద్ద నిర్వహించ తలపెట్టిన రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాయి. మధిర మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం కౌన్సిలర్లు, మరోపక్క మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ తలుపుల వెంకటేశ్వర్లు జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో సమావేశాలను నిర్వహించి రైతు మేళాలు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ప్రచారాలను నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ రైతు మేళాలు రైతు ఆశీర్వాద సభ ద్వారా రాష్ట్రంలోని రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు వ్యవసాయ రంగానికి మేలు చేసే విధంగా పంటల సాగు అధిక దిగుబడులను ఉండే విధంగా నూతన ఆధునిక వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతికతను, విత్తనాలు వంగడాలను, సేంద్రీయ వ్యవసాయ విధానాల ద్వారా వ్యవసాయ రంగానికి ఉపకరించే యంత్రాలు ఇతర పరికరాలకు సంబంధించి సుమారు 150 స్టాళ్లను ఏర్పాటు చేసి రైతాంగానికి వివరించే విధంగా నిపుణులైన శాస్త్రవేత్తలను అందుబాటులో ఉంచడం ప్రత్యేకతగా నిలవనున్నది. ఈ మేరకు ఈనెల 30న జరగనున్న రైతు ఆశీర్వాద సభ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు ఈ వేదిక ద్వారా రైతు భరోసాను



విడుదల చేయడం జరగనున్న నేపథ్యంలో ఈ సభను విజయవంతం చేసేలా పెద్ద ఎత్తున రైతాంగాన్ని రైతు మేళాలకు ఆశీర్వాద సభకు తరలివచ్చేలా పార్టీ శ్రేణులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని నాయకులు విస్తృతంగా నిర్వహిస్తున్న సమావేశాలలో పిలుపునిచ్చారు.

## సమిష్టి కృషితోనే యూనియన్ ఆశయాల సాధన

### - నూతన కమిటీ సభ్యులు అంకితభావంతో ముందుకు సాగాలి




**కొత్తగూడెం టౌన్, జూన్ 27 ప్రభాతవార్త:** ఐక్యతతోనే సంఘాల బలోపేతం, హక్కుల సాధన సాధ్యమవుతుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య అన్నారు. శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ కొత్తగూడెం ప్రాజెక్ట్ పరిధిలోని ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. యూనియన్ బాధ్యులు తమ బాధ్యతలను గుర్తిస్తూ, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని ఆయన అధికారికంగా ప్రకటించారు. నూతన గౌరవ అధ్యక్షులుగా గొనె మణి, అధ్యక్షులుగా జి ప్రమీల, ప్రధాన కార్యదర్శిగా ఎం కోమల, వర్కింగ్ ప్రెసిడెంటుగా ఎన్ సరోజ, ఉపాధ్యక్షులుగా కృపమ్మ, కృష్ణవేణి, జానకి, వేణి, సహాయ కార్యదర్శులుగా కళావతి, ఎస్ రమాదేవి, వెంకట రమణ, కోశాధికారిగా జి శ్రీదేవిలను ఎన్నుకున్నట్లు వెల్లడించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కొచ్చర్లకు భారత బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు

**కొత్తగూడెం టౌన్, జూన్ 27 ప్రభాతవార్త:** న్యూఢిల్లీ రాజ్యాంగ సదన్‌లో గురువారం కొత్తగూడెం పట్టణం, 50వ డివిజన్, నెహ్రూ బస్తీకి చెందిన డాక్టర్ కొచర్ల సురేష్ కుమార్‌కు భారత బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు ప్రదానం జరిగింది. న్యూఢిల్లీలోని భారత రాజ్యాంగ సదన్ కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా భవన్ లో జరిగిన ప్రత్యేక అధికారిక అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వాస్తవ్యులు ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, విద్వాంసులు డాక్టర్ కొచర్ల సురేష్ కుమార్ కు భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేసింది. ఈ అవార్డును కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే, భారత ప్రభుత్వ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్ వార్డ్ క్లాసెస్ సభ్యురాలు కిరణ్ ఉమేష్ మహల్లే, ఉత్తరప్రదేశ్ మాజీ రెవెన్యూ మంత్రి, ప్రస్తుత హత్రాస్ లోక్‌సభ సభ్యుడు అనూప్ ప్రధాన్ వాల్మీకి, అలాగే భారత బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షులు డా. అమరేష్ చేతుల మీదుగా ఘనంగా అందజేశారు. వివిధ శాస్త్రాలలో విశిష్టమైన పాండిత్యాన్ని ప్రదర్శిస్తూ, వందలాది మంది శిష్యులకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందిస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్నందుకు, విద్యా వైశిష్ట్యాన్ని, విద్వత్తును గుర్తించి భారత బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఈ అధికారిక గుర్తింపును ప్రదానం చేసింది.




# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి: సర్పంచ్

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:** లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ గ్రామంలో నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సర్పంచ్ ఈశ్వరమ్మ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా పర్యవేక్షణ చేయాలని, ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగిపోకుండా చూడాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వజ్జ ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ మంద గాబ్రెల్, వార్డ్ మెంబర్ రామగిరి సాయిబాబు, బీఎల్ఓ అశ్విని, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రూ.56,000 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి...

### - 12వ వేతన కమిటీ ఏర్పాటుకు యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలి..

### - సంస్థ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### - సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నేత పి.మాధవ నాయక్



**కొత్తగూడెం, జూన్ 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కోలు సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ. 56,000 కోట్లకు చేరుకోవడం అత్యంత ఆందోళనకర విషయమని ఏబీకేఎంఎస్-బీఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి.మాధవ నాయక్ పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియాలోని వి.కె. వర్క్‌షాప్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో ఏరియా సెక్రటరీ కాసర్ల మోహన్ అధ్యక్షతన కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ భారీ బకాయిల ప్రభావం సంస్థ ఆర్థిక పరిస్థితిపై తీవ్రంగా పడటమే కాకుండా, భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలు, ఆధునీకరణ కార్యక్రమాలు మరియు కార్మికుల భద్రతపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నారు. గనుల్లో వినియోగిస్తున్న యంత్రాలు, పరికరాల మరమ్మతులు, ఆధునిక సాంకేతిక పరికరాల కొనుగోలు వంటి కీలక కార్యక్రమాలు నిధుల కొరత కారణంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. సింగరేణి భవిష్యత్తుపై కార్మికుల్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు సంస్థ ఆర్థిక పరిస్థితిపై యాజమాన్యం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, చాలా కాలంగా నిలిపివేయబడిన కార్పొరేట్ మెడికల్ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. గుర్తింపు పొందిన సంఘాల నిర్లక్ష్య ధోరణి కారణంగా కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. మెడికల్ బోర్డు నిర్వహణ నిలిపివేయడం కార్మికుల సంక్షేమానికి పెద్ద దెబ్బగా మారిందని పేర్కొన్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించే ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మార్చడం సరైంది కాదని అన్నారు. కొత్త ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని భ్రమలు కల్పిస్తూ, సింగరేణి నిధులతో సమావేశాలు నిర్వహించడం సంస్థపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నదని విమర్శించారు. ఈ సమావేశంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీ జి.వి. కృష్ణారెడ్డి, టి.ఎస్. పవన్ కుమార్, జి.వి. కృష్ణారెడ్డి, బి. రామ్‌సింగ్, మొగిలిపాక రవి, కాసర్ల మోహన్, కోటేశ్వరరావు, అలీ ప్రకాష్, ఇనుపనూరి నాగేశ్వరరావు, రఘు, సురేష్ తదితర నాయకులు, వి.కె. వర్క్‌షాప్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేగళ్ల పెద్దతండా గ్రామంలో ముమ్మరంగా సర్ కార్యక్రమం...

### - అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం : సర్పంచ్ లావుడ్య పూర్ణ

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:** రేగళ్ల పెద్దతండా గ్రామ



పంచాయతీ పరిధిలో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ లావుడ్య పూర్ణ ఆధ్వర్యంలో ముమ్మరంగా నిర్వహించారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, సర్ నమోదు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్య పూర్ణ మాట్లాడుతూ... "భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రసాదించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు ఓటు హక్కు. ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకుని పరిరక్షించుకోవాలి. ఇంటింటికీ అందజేస్తున్న సర్ ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓ అందజేయాలి. అప్పుడు మాత్రమే మీ ఓటు హక్కు భద్రంగా ఉంటుంది" అని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, బీఎల్ఓ ఇస్మాయిల్, పంచాయతీ సిబ్బంది వీరన్న, గ్రామ ప్రజలు, ఇతరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో అధికారుల నిరసనలు....

### - సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలకు సిద్ధం...

**రుద్రంపూర్, జూన్ 27 ప్రభాతవార్త:** బొగ్గు గనుల అధికారుల సంఘం (సీఎంఓఏఐ) ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు చేతబట్టి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అధికారులు నిరసనబాట పట్టారు. గత నాలుగు రోజులుగా అధికారులు నిరసనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అధికారుల శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని, అధికారుల గౌరవం కాపాడాలని, సింగరేణి భవిష్యత్తును బలోపేతం చేయాలని నినాదాలు చేశారు. సింగరేణిలో కోల్ ఇండియా తరహాలోనే పే అప్ గ్రెడేషన్ చేయాలని, 2017 వేతన సవరణ నష్టాన్ని సరిచేస్తూ పే అప్ గ్రెడేషన్ తోపాటు తమ వేతనాల్లో భాగమైన 2022, 2023 పర్మామెన్స్ రిలేటెడ్ పే (పిఆర్పిని)పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పారదర్శకంగా, పదోన్నతులు బదిలీలు పోస్టింగ్ల పాలసీని అమలు చేయాలన్నారు. సింగరేణి భవిష్యత్తు కోసం ఎంతగానో కృషి చేస్తున్న తమ పట్ల ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు తమ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. యాజమాన్యం, ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 30వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు స్పష్టం చేసారు.



# ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**- భద్రాచలం ఐటీడీఏ పీవో, ఈఆర్వో బి. రాహుల్**



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బీఎల్వో లు తప్పనిసరిగా ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయాలని పినపాక నియోజకవర్గ ఈఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలు, సూపర్వైజర్లతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో మాట్లాడారు. రెండు రోజులుగా సాగుతున్న ఈ ప్రక్రియలో తక్కువ శాతం నమోదు చేసిన బీఎల్ఓలపై తహసీల్దార్లు ప్రత్యేక నిఘా ఉంచి, ప్రక్రియ వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఫారాలు పూరించేటప్పుడు ఎలాంటి తప్పులు దొర్లకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, డీటీ రామారావు, ఆర్ఐ అనూష, బీఎల్ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఓటర్లకు అవగాహన కల్పించాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ పై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. శనివారం మణుగూరు మండలం సమితి సింగారం అరుంధతి నగర్‌లో బూత్ లెవల్ అధికారులు ఎమ్మెల్యేను కలిసి, ఆయన కుటుంబ సభ్యులకు సంబంధించిన ఎస్ఐఆర్ దరఖాస్తు పత్రాలను అందజేశారు. అనంతరం ఈ ప్రక్రియ అమలు విధానాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, ముఖ్యంగా గ్రామాలు, గిరిజన ప్రాంతాల ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, డీటీ రామారావు, సర్పంచ్ కలబోయిన మాధవరావు, కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు, సామా శ్రీనివాసరెడ్డి, ఎస్. గణేష్ రెడ్డి, బీ ఎల్ వో లు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ కనుసైగల్లో ప్రైవేట్ పాఠ్యపుస్తకాల దోపిడీ



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 27:

మణుగూరు మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల విక్రయాల పేరుతో తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నారని,మండల విద్యాశాఖ కనుసైగల్లో ప్రైవేట్ పాఠ్యపుస్తకాల దోపిడీ జరుగుతుందని మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ అన్నారు. ఆమె శనివారం విలేకరులతో మాట్లాడారు. పాఠశాల యాజమాన్యాలు కొన్ని బుక్ స్టాళ్లతో కుమ్మక్కై, నిర్దిష్ట దుకాణాల్లోనే పుస్తకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నాయని, ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువకు విక్రయిస్తూ జేబులు గుల్ల చేస్తున్నాయని మండిపడ్డారు.బెల్టు, బ్యాడ్జీలు, యూనిఫామ్‌లు కూడా పాఠశాలల్లోనే కొనాలని బలవంతం చేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో కలెక్టర్ ఆదేశాలు బుట్టదాఖలవుతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం ప్రజా దర్బారులో ఐటీడీఏ పీవో, డీఈవోలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు కె. శ్యామల, కె. వసంత, ఆర్. రేణుక, డి. సుజాత, కె. శైలజ, బి. పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# వీరాపురం రీచ్ వివాదాన్ని వెంటనే పరిష్కరించాలి

**- ఆదివాసి సొసైటీలకు సమన్యాయం చేయాలి**

**- తుడుం దెబ్బరాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి**



**పినపాక ప్రభాతవార్త, జూన్ 27:** మండల పరిధిలోని వీరాపురం ఇసుక రీచ్ వివాదాన్ని వెంటనే పరిష్కరించి రెండు ఆదివాసి సొసైటీలకు నిష్పాక్షికంగా సమన్యాయం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో శనివారం పినపాక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శాంతియుత ధర్నా, ముట్టడి కార్యక్రమం నిర్వహించి అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అలెం కోటి మాట్లాడుతూ, దుగినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వీరాపురం ఇసుక రీచ్ వివాదం కారణంగా గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని రెండు గిరిజన సొసైటీలకు న్యాయం చేయాలని కోరారు.ఆదివాసీ గ్రామాల ఐక్యత,మహిళల ఆర్థిక భద్రత,యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. ఆదివాసుల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.పోడు భూముల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు పొందిన గిరిజన రైతులు తమ భూముల్లో నిరభ్యంతరంగా సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తిరాజు,ఆదివాసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ వాసం రామకృష్ణ దొర నాయకత్వం వహించారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు, శ్రీగిరి లక్ష్మి ... సొసైటీ సభ్యులు, ఆదివాసి మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొని తమ డిమాండ్లకు మద్దతు తెలిపారు.




# కూనంనేని అరెస్టు దుర్మార్గం

**- సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త జూన్ 27:




హనుమకొండ జిల్లా అదాలత్ సెంట ర్ లో పేదల పక్షాన పోరాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అక్రమ అరెస్టును సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆయన శనివారం విలేకరుల తో మాట్లాడారు.. ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను అక్రమంగా తొలగించడం దుర్మార్గమన్నారు. బాధితులకు మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యేను బలవంతంగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పేదలకు న్యాయం చేయాలని, వామపక్ష నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు దుర్గాల సుధాకర్, జక్కుల రాజబాబు, ఎడారి రమేష్, తోట రమేష్, ఎస్కే సర్వర్, ఏఐటీయూసీ నాయకులు గద్దం వెంకటేశ్వర్లు, రాయల భిక్షం, కొత్తపల్లి సీతారాములు, బోసెట్టి సంపత్ లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకే సర్ సర్వే

**- తహసీల్దార్ శ్రీనివాస్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 27:



అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ( సర్ సర్వే ) నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని పడమట నర్సాపురం, కాకర్ల, జూలూరుపాడు, అనంతారం పలు గ్రామాల్లో జరుగుతున్న సర్ సర్వే కార్యక్రమాన్ని శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలు, ఓటర్లకు కూడా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం గురించి వివరించారు. బీఎల్ఎలు, సూపర్వైజర్లు అందించిన ఎన్యూమరేషన్ పత్రాల్లో ఓటర్లు పూర్తి వివరాలు నమోదు చేసి తిరిగి బీఎల్ఓలకు అందించాలని సూచించారు. సర్ ప్రక్రియ కేవలం ఓటర్ల జాబితా సవరణ మాత్రమే అని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడానికే దీనిని ప్రవేశపెట్టారని వివరించారు. వివరాలు నమోదు చేసి బీఎల్ఓలకు అందించేటప్పుడు తప్పనిసరిగా రసీదు పొందాలని సూచించారు. ఈ విషయంలో ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని కోరారు.

# హెచ్పీ గ్యాస్ డిస్టిబ్యూటర్‌పై చర్యలు తీసుకోవాలి

**- సిపిఎం మండల కార్యదర్శి నరేష్**



జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 27:

మండలంలోని పలు గ్రామాలకు చెందిన హెచ్.పీ గ్యాస్ వినియోగదారులకు సిలిండర్లను పంపిణీ చేస్తున్న కొత్తగూడెం గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వినియోగదారుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, సంబంధిత అధికారులు విచారించి తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొత్తగూడెం నుండి జూలూరుపాడు మండలంలోని వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను అందజేసే విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వినియోగదారుడి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఒక్కో సిలిండరుకు 120 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని, అంతేగాక కొత్తగూడెం నుంచి తీసుకువచ్చి సిలిండర్లను పంపిణీ చేస్తుండటం వల్ల అదనంగా వసూలు చేస్తున్నామంటూ సమాధానం చెబుతున్నారని తెలిపారు. ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజానీకంపై భారం మోపుతుండగా, ఇదే అదునుగా డీలర్లు అమాయక ప్రజానీకాన్ని ఏదో ఒక సాకుతో దోపిడీ చేస్తున్నారని తెలిపారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి గ్యాస్ సిలిండర్లపై అదనపు వసూళ్లను నియంత్రించేందుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 23వ వార్డులో ప్రజా ఆగ్రహం



- "కౌన్సిలర్ ఎక్కడ.." - రాజీనామా చేయాలని వార్డు ప్రజల డిమాండ్
- ఎన్నికల తర్వాత ఒక్కసారి కూడా వార్డుకు రాలేదని ఆరోపణలు
- ఇంచార్జ్ వ్యవస్థపై అధికారులను నిలదీసిన స్థానికులు

ఇల్లందు, జూన్ 27, ప్రభాతవార్త: ఇల్లందు మున్సిపాలిటీ 23వ వార్డులో ప్రజా సమస్యలు పేరుకుపోతుండగా, ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధి మాత్రం ప్రజలకు పూర్తిగా దూరమయ్యారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలు జరిగిన నాటి నుంచి ఇప్పటి వరకు వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత ఒక్కసారి కూడా వార్డులో అడుగుపెట్టలేదని ఆరోపిస్తూ, వెంటనే పదవికి రాజీనామా చేయాలని శనివారం వార్డు ప్రజలు బహిరంగంగా డిమాండ్ చేశారు. వార్డులో నెలకొన్న సమస్యలను వార్డు అధికారి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లిన ప్రజలు, "మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి..? ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్ ఎక్కడున్నారు..?" అంటూ నిలదీశారు. వీధిలైట్లు, పారిశుద్ధం, డ్రైనేజీ, తాగునీరు, సంక్షేమ పథకాల అమలు వంటి అనేక సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ వాటిని పట్టించుకునే ప్రజాప్రతినిధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ప్రతి వారం ఒక్కో వ్యక్తి వచ్చి "మేమే వార్డు ఇంచార్జ్" అంటూ సమస్యలు వినడం ఆశ్చర్యకరంగా ఉందని, అసలు ఈ ఇంచార్జ్ వ్యవస్థను ఎవరు ఏర్పాటు చేశారని అధికారులను ప్రశ్నించారు. ప్రజల తీర్పుతో గెలిచిన కౌన్సిలర్ ప్రజలకు అందుబాటులో లేకపోతే ప్రత్యామ్నాయ వ్యవస్థ పేరుతో ప్రజలను మభ్యపెట్టడం సమంజసం కాదని మండిపడ్డారు. కేవలం పదవుల కోసం ఎన్నికల్లో పోటీ చేసి, ఆశించిన రాజకీయ పదవి రాకపోవడంతో వార్డును పూర్తిగా విస్మరించిన కౌన్సిలర్ ప్రజా ప్రతినిధిగా కొనసాగే నైతిక హక్కు కోల్పోయారని పేర్కొంటూ వెంటనే రాజీనామా చేయాలని ఉరుసు రామకృష్ణ, జూపాక సుమంత్, మోహన్ రెడ్డి, కిరణ్, తాళ్లపల్లి సదానందం, కటకం రాజారాం, మాజీ వార్డు కౌన్సిలర్ కుమార్ రవీందర్ తదితరులు డిమాండ్ చేశారు. ఇప్పటికే రెండు వార్డు సభలు నిర్వహించినప్పటికీ కౌన్సిలర్ హాజరు కాకపోవడంతో వాటిని బహిష్కరించాల్సి వచ్చిందని తెలిపారు. ఇకపై కూడా కౌన్సిలర్ లేకుండా వార్డు సభలు నిర్వహిస్తే ప్రజలే తిరుగుబాటు చేసి వాటిని అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రజాప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు. దీనిపై స్పందించిన వార్డు అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ, కౌన్సిలర్ అందుబాటులో లేని విషయాన్ని ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వార్డులో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, వీధిలైట్లు, పారిశుద్ధం, డ్రైనేజీ, మంచినీటి సరఫరా, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు వివరించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# మాజీ ఎమ్మెల్యే మృతికి ఎమ్మెల్యే సంతాపం

ఇల్లందు, జూన్, 27, ప్రభాతవార్త:



197278 లో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే వంగా సుబ్బారావు మృతికి శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సంతాపం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి మండలానికి చెందిన వంగా సుబ్బారావు 197278 లో అ ఖిలభారత జాతీయ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారన్నారు. ఇల్లందు నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలు, కాంగ్రెస్ పార్టీకి చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిదని కొనియాడారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడం బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# యూరియా పంపిణీపై మొబైల్ యాప్‌ను రద్దు చేయాలి

- అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వరరావు




గుండాల, జూన్ 27 ప్రభాతవార్త : మొబైల్ యాప్ లతో సంబంధం లేకుండా యూరియా ఇతర ఎరువులు సబ్సిడీ ద్వారా రైతులకు అందజేయాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలని, నకిలీ విత్తనాలు సప్లై చేసే డీలర్లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అ ఖిలభారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి కుండా శనివారం రైతులతో భారీ ర్యాలీ నిర్వహించి మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ గుగులోత్ సైదుల్ కు పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గడ్డం లాలయ్య అధ్యక్షతన జరిగిన గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కల్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూ రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నారు తప్ప ఆచరణలో రైతుల కోసం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గత సంవత్సరం రైతులకు యూరియా దొరకక సగం రైతులు మొక్కజొన్న, వరి, పత్తి పంటలను వదిలేశారని ఆందోళన వ్యక్తం చేశారు. గుండాల మండలం పూర్తిగా ఏజెన్సీ మండలమని ఇక్కడ యాప్ ల ద్వారా యూరియా బస్తాలు ఇస్తామంటే మొబైల్ సెల్లు లేని వారి పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ఈ మండలం పట్టణ ప్రాంతాలకు 60 కిలోమీటర్ల దూరంలో ఉందని ఈ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి బచ్చల సారయ్య, నాయకులు ఈసం మంగయ్య, కల్తి మల్లన్న, పాయం ఎల్లన్న, పెండెకట్ల పెంటన్న, బూఖ్య వెంకన్న, కల్తి నరసింహారావు, గొగ్గల శ్రీను, తప్పెట్ల రాములు, పర్శికపోటేయ్య, మాలోతు బాలాజీ, మరియు ఇతర సంఘాల నాయకులు ఆదివాసి ట్రైబల్ ఫోరం (ఏటిఎఫ్) జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, సత్యం గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, ఐఎఫ్టియు నాయకులు యాసారపు వెంకన్న పి వై ఎల్ జిల్లా కార్యదర్శి పర్శిక రవి, మండల అధ్యక్షులు తాటి రమేష్, ఏటిఎఫ్ జిల్లా నాయకులు ఈసంకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వార్త...ఎఫెక్ట్...

- ఎట్టకేలకు స్పందించిన విద్యాశాఖ అధికారులు...
- ఫైన్ హైస్కూల్ యాజమాన్యంకి షోకజ్ నోటీస్ జారీ...
- రెండు రోజుల్లో వివరణ ఇయ్యాలంటూ ఆదేశాలు జారి...

చింతకాని ప్రభాతవార్త జూన్ 27: బోనకల్ మండల కేంద్రంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యమదర్జాగా నిబంధనలకు విరుద్ధంగా ఫైన్ హై స్కూల్ పాఠశాల నిర్వహిస్తున్న వ్యవహారంపై వార్త జాతీయ దినపత్రికలో ఈనెల 22, 23, 27 తేదీలలో గవ్ చీఫ్ అనుమతుల శూన్యం.. అక్రమాన్ని సక్రమం చేస్తున్న అధికారులు.. అనుమతులు లేని పాఠశాలపై విద్యాశాఖ అలసత్వం మేళ ...అనే వరుస కథనాలు ప్రచురించిన సంగతి తెలిసిందే దీంతో ఎట్టకేలకు స్పందించిన విద్యాశాఖ అధికారులు శనివారం ఫైన్ హైస్కూల్ యాజమాన్యానికి మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య షోకాజ్ నోటీసులు జారీ చేశారు పాఠశాలకు సంబంధించిన పూర్తి సమాచారం అనుమతులు వివరాలు , రికార్డులు పూర్తిస్థాయిలో రెండు రోజుల్లో ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నామని తదుపరిచర్యలు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# సీఎం సభ ఆగేనా..? సాగేనా..?

- పొంచి ఉన్న వరుణుడు గండం...
- మూడు రోజులు పాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడి...
- దాదాపుగా సీఎం సభ వాయిదా పడే అవకాశాలు ఉన్నట్లు అనుమానాలు...
- రాత్రింబవళ్లు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు ....
- వాయిదా పడితే జులై 7 ,8 తేదీలలో సభ జరిగేందుకు అవకాశాలున్నట్లు అంచనా...

చింతకాని ప్రభాతవార్త జూన్ 27 : వర్షాకాల రైతు భరోసా నిధులను రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా రైతన్నలకు విడుదల చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్ లో రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు రైతు ఆశీర్వాద సభను ఏర్పాటు చేసింది...కానీ ఇట్టి సీఎం సభ కు వరుణుడి గండం పొంచి ఉంది ... శుక్రవారం నుంచి వర్షం పడుతున్న నేపథ్యంలో ఈ నెల 28 ,29, 30వ తేదీలలో మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే ఇదిలా ఉండగా 28 ,29 తేదీలలో రైతు మెగా మేళకు ఈ సభ ప్రాంగణం పక్కన 150 రకాల స్టాల్స్ ని ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ద్వారా రైతన్నలకు నూతనమైన వరవడిని తీసుకొచ్చేందుకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు ఇప్పటికే 28వ తేదీన జరిగే రైతు మెగా వేళను అధికారికంగా అధికారులు వాయిదా వేశారు ఒకవేళ రాగల 24 గంటలలో భారీ వర్షం కురిస్తే తప్పకుండా సీఎం సభ వాయిదా పడుతుందని అధికారులు ఒక అంచనాకు వచ్చారు ఒకవేళ వాయిదా పడితే వచ్చే నెల జులైలో 7 లేదా 8వ తేదీన సీఎం సభ ఉంటుందని ప్రాథమికంగా అధికారులు అంచనా వేస్తున్నారు ..



- చిత్తడి.. చిత్తడిగా మారిన సీఎం ప్రాంగణం...

శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి సీఎం ప్రాంగణం మొత్తం చిత్తడి చిత్తడిగా మారిపోయింది భారీ వర్షం పడటంతో శనివారం ఉదయం కూడా ఒక మోస్తర వర్షం రావడంతో సీఎం ప్రాంగణంలో నీళ్లు నిలిచాయి నీళ్లు ఉన్నప్పటికీ బురదలోనే సభ ఏర్పాట్లను అధికారులు ముమ్మరంగా చేయిస్తున్నారు... అంతా గోతులలో బురదమయం కావడం తో కాస్త పనులు ఆలస్యం అవుతున్నాయి దీన్నిబట్టి చూస్తే సీఎం సభ సాగేనా.... ఆగేనా అనే కోణాముల్లో పలు అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి.... ఏది ఏమైనాప్పటికీ వరుణుడు దేవుడు కనికరిస్తే తప్ప సీఎం సభకు అంతరాయం ఏర్పడటం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు...

# గుర్వాయిగూడెంలో ఘనంగా ప్రతిష్ఠా మహోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*దమ్మపేట, జూన్ 27 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని గుర్వాయిగూడెంలో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ, నాభిశిల బొడ్రాయి ప్రతిష్ఠ మీజుతిత్సవం శనివారం అంగరంగ



వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ఠా మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా పలువురు ప్రముఖులు ప్రతిష్ఠా మహోత్సవంలను తిలకించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఇదిలా ఉండగా బిఆరఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం ప్రతిష్ఠా మహోత్సవం లో పాల్గొని ఆలయ అభివ ద్ధి నిమిత్తం రూ.5,116లు అందజేశారు.

# తల్లాడ లో ముస్లిం సోదరులు ఊరేగింపు......

*తల్లాడ జూన్ 27 :ప్రభాతవార్త*
..మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు చివరి రోజు తల్లాడ పట్టణంలో శనివారం భారీ ఊరేగింపు నిర్వహించారు. ముస్లిం సోదరుల పవిత్ర పండగ మొహరం పండుగలో భాగంగా 11వ



రోజు డప్పు వాయిద్యాలు, మేళ్ల తాళాల నడుమ పీర్లను చేత పట్టుకొని ముస్లిం సోదరులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణ వ్యాప్తంగా తల్లాడ ప్రధాన రహదారుల్లో ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు. పీర్ల సావిడి వద్ద హోమగుండంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పీర్ల ముజావర్ ఎస్ కే ఈసుఫ్ మాట్లాడుతూ మొహర్రం ముస్లింలకు ప్రత్యేక పర్వదినం అని, అసేన్, హుస్సేన్లను ప్రత్యేకంగా ఆరాధిస్తూ పండుగను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. మతసామరస్యానికి ప్రతీకగా మొహరం పండుగ నిలుస్తుందని అన్నారు. ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో పండగను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నన్నేసా, అక్బర్, జానీ, ఖాసిం, నాగులు, మహారాజ్, చానా, సుభాని, యాసిన్, బాజీ, మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# మూడు లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మట్ట

*తల్లాడ జూన్ 27: ప్రభాతవార్త*
అనారోగ్యంతో బాధపడుతున్న పేషెంట్ కు మూడు లక్షల రూపాయల ఎల్ఓసిని స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమైతాయన బాధిత కుటుంబానికి అందజేశారు మండల పరిధిలోని కలకోడిమా గ్రామానికి చెందిన ఆదూరి విశ్రాంతి వైద్యానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతుండగా విషయాన్ని కలకోడి మొక్కు చెందిన సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా నిమ్స్ లో వైద్యం చేయించడం కోసం సీఎం సహాయనిధి నుండి మూడు లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించడంతో శనివారం ఎమ్మెల్యే మాజీ సర్పంచ్ ఆ దూరి దాసురావుకు అందజేశారు



# చెరువుల ఆక్రమణకు గురి కాకుండా చూడండి

## అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల

*దమ్మపేట, జూన్ 27 ప్రభాతవార్త:*
చెరువుల ఆక్రమణకు గురి కాకుండా చూడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు.



శనివారం దమ్మపేట మండలం గండుగులపల్లిలోని మంత్రి నివాస గృహంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇరిగేషన్ అధికారులతో తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో తుమ్మల మాట్లాడుతూ చెరువులు ఆక్రమణలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. చెరువుల్లో నీళ్ల నిండితే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ముఖ్యంగా మండల కేంద్రాల్లోని చెరువులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.

# ఐదుగురికి జైలు శిక్ష పడటంలో కషిచేసిన పోలీస్‌లకు సత్కారం

*అశ్వారావుపేట రూరల్, జూన్ 27 ప్రభాతవార్త:*
ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన ఐదుగురికి జైలు శిక్ష పడటంతో అందుకు క షిచేసిన పోలీస్ సిబ్బందిని కుటుంభీకులు శనివారం సత్కరించారు. వివరాల్లోకి వెళ్తే. పట్టణంలోని నెహ్రూ నగర్ చెందిన తగరం ముత్యాలరావు కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ లోపనిచేసేవాడు. అతని భార్య శ్యామల అదే గ్రామానికి చెందిన తగరం వెంకటేశ్వరరావు తో వివాహేతర సంబంధం పెట్టుకుంది అంతేకాదు ప్రియుడుతో కలసి భర్తను మానసికంగా హింసించింది దీనితో మనస్థాపం చెందిన తగరం ముత్యాలరావు 2018 జూలై 31న కెమిస్ట్ కర్మాగారం వెనుక ఉన్న మామిడి తోటలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఆనాటి ఎసఐ వేల్పుల వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు. ఆనాటి నుండి ఇప్పటివరకు వాదోప వాదనలు అనంతరం ఈ కేసులో నిందితులైన శ్యామలకు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఆమె ప్రియుడు వెంకటేశ్వరరావుకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, అతని బంధువులు తగరం పుల్లారావుకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రామారావు నరసమ్మలకు మూడు సంవత్సరాల కారాగార శిక్షతో పాటు నిందితులందరికీ కూడా ఒక్కొక్కరికి రూ.10 వేల రూపాయల జరిమానా విధిస్తూ కొత్తగూడెం అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కవిత బుధవారం తీర్పును వెలువరించినారు. నిందితులకు శిక్ష పడడంలో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ఎసఐ వేల్పుల వెంకటేశ్వరరావు, ఎస్సై మధు ప్రసాద్ అశ్వారావుపేట కోర్టు కానిస్టేబుల్ బి నాగేశ్వరరావు, అశ్వారావుపేట కోర్టు కానిస్టేబుల్ ప్రశాంత్ ను పోలీస్ అధికారులు అందరూ కలిసి ఈ కేసులో పురోగతి సాధించి నిందితులకు శిక్ష పడేలా చేసినందుకు గాను మృతుడు తగరం ముత్యాలరావు ఆత్మకు శాంతి చేకూరిందని అతని తల్లి తగరం తిరుపతమ్మ పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులకు ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు.



# విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న సోయం

*దమ్మపేట రూరల్ జూన్ 27 ప్రభాతవార్త :*
మండల పరిధిలోని గర్వాయిగూడెంలో నిర్వహించిన బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ,పోతురాజు శిరస్సుల మహోత్సవంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీకి రూ:5,116/అందించారు. ఆలయ కమిటీ వారు సోయం వీరభద్రాన్ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాటి ముత్యాలు, కిసరి సింగరాజు, ధర్మయ్య, వెంకటేష్, పోతురాజు,సరియం గంగరాజు, కుంజ పాపారావు, కోర్రి వెంకటేష్, రవీంద్ర, చిన్న రాజు, కీసరి మల్లికార్జునరావు, ఒకే నరసింహారావు, సోయం వెంకన్న బాబు, యువజన కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.






# ఘనంగా హెలెన్ కెల్లర్ జన్మదిన వేడుకలు

*దమ్మపేట రూరల్ జూన్ 27 ప్రభాతవార్త :*
హెలెన్ కెల్లర్ జన్మదిన వేడుకలను దమ్మపేట మండల సమైక్య పరిధిలో గల మదర్ తెరిసా దివ్యాంగుల పురావాస సేవ కేంద్రం నందు ఘనంగా



నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు, గ్రామ సంఘాలు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశం నందు హెలెన్ కెల్లర్ యొక్క జీవిత చరిత్ర, ఆమె దివ్యాంగుల కోసం చేసిన ఉద్యమాల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాట వినికిడి లోపం, దృష్టిలోపం కలిగిన దివ్యాంగుల పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

*దమ్మపేట రూరల్ జూన్ 27 ప్రభాతవార్త :*
హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలను దమ్మపేట బిజెపి నాయకులు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకాన్ని పురస్కరించుకొని జరుపుకునే చారిత్రక, సాంస్కృతిక వేడుకని తెలిపారు. భారతదేశంలో



స్వరాజ్య స్థాపనకు హిందూ ధర్మ రక్షణకు ప్రత్యేకంగా నిలిచిందని, విదేశీ దండయాత్రల సమయంలో హిందూ రాజులందరినీ ఏకం చేసి సార్వభౌమ హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన ఘనత శివాజీకి దక్కుతుందన్నారు. ఈ పట్టాభిషేకం భారతీయుల ఆత్మగౌరవానికి శాశ్వత చిహ్నంగా మారిందని ఈ ఉత్సవాన్ని దేశవ్యాప్తంగా అన్ని హిందూ సంఘాలు, ఆర్ఎస్ఎస్ ప్రతిఏటా నిర్వహిస్తుందని తెలిపారు. హిందువులందరూ సంఘటితంగా ఉండాలని, సనాతన ధర్మం పరిరక్షణకు అందరు నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల బిజెపి మాజీ అధ్యక్షులు దారా నాగేశ్వరరావు, రామదండు హిందూ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్ద కొండయ్య, బిజెపి నియోజకవర్గ నాయకులు తంబళ్ల రవి, బిజెపి సోషల్ మీడియా సోయం వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ అశ్వారావుపేట శాఖ సహ కార్యదర్శి మట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో రైతు మేళాకు ఏర్పాట్లు పూర్తి:

### ఉచిత బస్సు, భోజన వసతి కల్పించిన ప్రభుత్వం

### మండల వ్యవసాయ అధికారి

సింగరేణి , జూన్ 27: ప్రభాతవార్త

చింతకాని మండలంలో జరగనున్న 'రైతు ఆశీర్వాద సభోసీఎం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉమ్మడి 'రైతు మేళా'ను సింగరేణి మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ బట్టు అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రొట్టెమాకురేవు రైతు వేదిక వద్ద శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి చందన కుమార్ మండల వ్యవసాయ అధికారి లు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ విధానాలు, నూతన వంగడాలపై రైతులకు అవగాహన కల్పించే ందుకు ప్రభుత్వం ఈ భారీ ప్రదర్శనను ఏర్పాటు చేసిందన్నారు.రైతుల సౌకర్యార్థం సింగరేణి మండలం నుంచి ప్రత్యేక ఉచిత బస్సులను ఏర్పాటు



చేసినట్లుతెలిపారు. ఈ మేరకు ప్రయాణ షెడ్యూల్‌ను విడుదల చేశారు.వ్యవసాయ రంగానికి, దాని అనుబంధ రంగాలకు సంబంధించి సుమారు 150 కి పైగా స్టాళ్లను ఈ మేళాలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆధునిక యంత్రాలు, కొత్త విత్తన రకాలను ఇక్కడ ప్రద ర్శించనున్నట్లు పేర్కొన్నారు.పంటల సాగులో రైతులకు వచ్చే సమస్యలు, సందేహాలను నివృత్తి చేసుకునేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడే అవకాశాన్ని రైతులకు కల్పించారన్నారు.ప్రభుత్వ పర్యవేక్షణలో రైతులకు ఉచిత వసతులు: ప్రభుత్వం సమకూర్చిందన్నారు.మేళాకు వెళ్లే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం సాయంత్రం భోజన వసతులను ప్రభుత్వమే ఉచితంగా అందజేస్తుం దన్నారు.. ఉదయం తీసుకెళ్లిన బస్సుల్లోనే తిరిగి సాయంత్రం రైతులకు వారి గ్రామాలకు చేరవేరుస్తారు.రైతులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్దకు నిర్ణీత సమయానికి చేరుకుని బస్సు ఎక్కాలని అధికారులు సూచించారు.జూన్ 28న: వ తేదీన గేట్ కారేపల్లి , ఉసిరికాయల పల్లి, మాణిక్యరం గ్రామ పంచాయతీల నుండి బస్సులు బయలుదేరనున్నట్లు తెలిపారుజూన్ 29న భాగ్యనగర్ తండా, సింగరేణి, కోమట్లగూడెం గ్రామ పంచాయతీల నుండి బస్సులు వెళ్తాయి అన్నారు.ఈ అవకాశాన్ని సింగరేణి మండల రైతాంగం పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ కోరింది. అదనపు సమాచారం కావాల్సిన వారు తమ పరిధిలోని క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి ని సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భూక్య పద్మ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ఏ ఈ ఓ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# అరేమ్ స్వామి కుటుంబాన్ని పరామర్శించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జి క్యూటివ్ మెంబర్ అరేమ్ రవి తాఅరేమ్ స్వామి శనివారం మృతి



చెందడంతో ఆయన మృతదేహంపై తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులను ప రామర్శించారు.స్వామి మృతి పట్ల సంతాపాన్ని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గింజల నర్సిరెడ్డి,మాజీ ఎంపిటీసీ రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బా బు,చామంతుల విశ్వనాథం, మధ్యాహ్నపు రమేష్, రవి,రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి మృతదేహానికి నివాళుల ర్పించారు.

# గ్రామస్తుల సమక్షంలో జన్మదిన వేడుకలు

## జరుపుకున్న బర్లగూడెం సర్పంచ్ కిషన్

కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం బర్లగూడెం పంచాయతీ సర్పంచ్ మాలోత్ కిషన్ తన జన్మదిన వేడుకలను గ్రామస్తుల సమక్షంలో కోలాహాలంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.గ్రామస్తులు సర్పంచ్ కిషన్ కు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి స త్కరించారు.కిషన్ హాయంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రశంసించారు.ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు, యువజనులు, మహిళలు, బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు,గిరిజనులు, రాజకీయ పక్షాల నాయ కులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని సర్పంచ్ కిషన్ కు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన

### ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,

### పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, జూన్ 27 ప్రభాతవార్త:

కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సోదరు డు మేకల మల్లికార్జునరావు నాగలక్ష్మి మ్మ ( కొమ్మినేపల్లి ఉప సర్పంచ్ )ల కుమారుడు మేకల ముత్తయ్య శైలజ ( ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామానికి చెందిన చంద్రకాని నాగయ్య నీలమ్మ ల కూతురు )వివాహం పండితాపురం ఫంక్షన్ హాల్ లో శనివారం వైభవంగా జరిగింది.ఈ వివాహ వేడుకలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,వారి సతీమణి కోరం లక్ష్మి మ్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూ తి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నపూర్ణ దంపతులు,మండల పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,టీపీసీసీ మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, జిల్లా పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మ ద్, అఖిల భారతమహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనరసయ్య, యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, పుచ్చకాయ వెంకటేశ్వర్లు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, నర్సయ్య యాదవ్,బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మేకల లక్ష్మీ మ్మనారాయణ దంపతులు, మేకల మహేష్ బాబు దంపతులు పాల్గొని నూతన వధూవరులకు అక్షి ంతలు వేసి అన్యోన్య దాంపత్యంతో కలకాలం చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగొర్ల హనుమంతరావు,తోటకూరి శివయ్య, ఇల్లందు మార్కెట్ డైరెక్టర్ గబ్రు నాయక్, స ర్పంచ్ ధరావత్ అనురాధ,ఇమ్మడి రామ నాదం,మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు, షేక్ రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య, చల్లపెద్ద మల్లయ్య,బండి ఉపేందర్, డేరంగుల తిరపయ్య, బాదావత్ నాగరా జు,చల్ల మల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్, మొగిలి శ్రీను, గుగులోతు రవి, ధరావత్ హరిచంద్ర, ప్రముఖులు తదితరులు భారీగా పాల్గొన్నారు.






# అంత్యోదయ పథకంలో కోత విధించడం సమంజసం కాదు

### పేదోడి అన్నంను లాక్కుంటున్న కేంద్ర ప్రభుత్వం

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్

కారేపల్లి జూన్ 27 ప్రభాతవార్త

నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చే అంత్యోదయ పథకానికి కోతలు విధించడం సమంజసం కాదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ పోలంపల్లి సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో శనివారం మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకము అంత్యోదయ అన్న యోజన పథకము( ఏ ఏ వై ) రేషన్ కార్డు దారులకు నెలకు 35



కేజీల బియ్యం కేంద్ర ప్రభుత్వము అటల్ బిహారీ వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పథకమును ప్రారంభించినట్లు తెలిపారు. వికలాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు భూములు లేని పూర్తి పేదవారికి ఈ పథకం కింద ప్రతి ఒక్క రేషన్ కార్డుదారునికి ఎంతమంది కుటుంబ సభ్యులు ఉన్నా సంబంధం లేకుండా ప్రతి కార్డుకి నెలకు 35 కేజీల బియ్యం పంపిణీ చేస్తూ వచ్చిందన్నారు. అయితే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదవానికి అందించే 35 కేజీల బియ్యం కి బదులు కార్డుదారు ఒక సభ్యునికి 7 కేజీలు మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించడం చూస్తుంటే పేదవాడి నోటికాడి అన్నం ముద్దను హరిస్తోంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఇటువంటి చర్యలను కేంద్ర ప్రభుత్వము వెనక్కి తీసుకొని పాత పద్ధతి లాగే రేషన్ కార్డు కి 35 కేజీల బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఏన్కూరులో ఘనంగా" హిందూ సామ్రాజ్య దివస్ " వేడుకలు.

#### ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు.

ఏన్కూరు,జూన్ 27, ప్రభాతవార్త:

ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన ఏన్కూరులో "హిం దూ సామ్రాజ్య దివస్" వేడుకలను హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సం దర్భంగా మండల ప్రధాన సెంటర్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి కమిటీ సభ్యులు..యువకులు పూ లమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారతదేశ చరిత్రలో శివాజీ మహారాజ్ సాధించిన విజయాలను..ఆ యన చూపిన శౌర్య పరాక్రమాలను నిర్వాహకులు స్మరించుకున్నారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన సెం టర్ నుండి రహదారుల గుండా హిందూ సేవా సమితి కార్యకర్తలు..యువకులు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ కీ జై..భారత్ మాతా కీ జై అంటూ కార్యకర్తలు చేసిన జాతీయ వాద నినాదాలతో ఏన్కూర పురవీధులు మారు మోగాయి.హిందూ సామ్రాజ్య స్థాపనలో శివాజీ మహారాజ్ పాత్రను నేటి తరానికి చాటి చెప్పేలా సాగిన ఈ ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో హిందూ సేవా స మితి ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయిబాబా గుడిలో 16వ వార్షికోత్సవ వేడుకలు...

**- హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే..**

సత్తుపల్లి జూన్ 27 ప్రభాతవార్త :





సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ పార్కు ఎదురుగా ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయం సన్నిధిలో 16వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ బాధ్యులు దోసపాటి రాజా, మొరిశెట్టి సాంబశివరావు, గుండు ఉమామహేశ్వరరావు, తదితరుల ఆధ్వర్యంలో ఉదయం పంచామృతాలతో అభిషేకాలు, 12 నదుల పుష్కర గంగా జలాలతో ప్రత్యేక అభిషేకాలు, ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ కుమార్ శర్మ వేద మంత్రాల మధ్యఘనంగానిర్వహించారు. మధ్యాహ్న హారతులు సాయంత్రం సత్సంగం, పల్లకి సేవతో స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు కమిటీ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ పర్సన్, మహమ్మద్ రెహనా కమల్ పాష, బొంతు సుమలత వేణు, లు హాజరు కాగా ఆలయ కమిటీ వారికి సాదరంగా ఆహ్వానించి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం మధ్యాహ్నం స్వామివారి సన్నిధిలో మహా అన్న ప్రసాదాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ప్రారంభించి భక్తులకు మహాన ప్రసాదాన్ని వడ్డించారు. ఈ వార్షికోత్సవ మహోత్సవానికి సత్తుపల్లి పట్టణంతోపాటు బేతపల్లి, గంగారం, రేజర్ల, కాకర్లపల్లి, కిస్తారం, సిద్ధారం, కొత్తూరు, తదితర గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మహా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కాకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఓటరు జాబితాపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్...

సత్తుపల్లి జూన్ 27 ప్రభాతవార్త:



ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా సర్ పై గంగారం గ్రామంలో గ్రామ అభివృద్ధి ప్రదాత, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి, గ్రామ ప్రముఖులు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రకాష్ నగర్ కాలనీలో ఓటరు జాబితా పై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సర్ పై అప్రమత్తంగా ఉండి ఓటర్లు అందరూ జాతాలో ఉండే విధంగా చూసుకోవాలని సర్పంచ్ కాకర్ల రేవతి ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా నెల రోజులు పాటు జరిగే ఈ ప్రక్రియ ప్రతి రోజు బి ఎల్ వో లు, ఇంటింటికి వచ్చి ఈ ఓటర్లపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని మీరు అందరూ వారికి సహకరించాలని సర్పంచ్ సూచించారు. ఎనిమిరేషన్ ఫారం ఎలా పూర్తి చేయాలో తదితర వివరాలను ప్రజలకు సర్పంచ్ రేవతి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ కావేటి అప్పారావు, కోలగట్ల చెన్నారావు, గ్రామ ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

## మంచిగా చదివి ప్రయోజకులు కావాలి



**కల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త:** పాఠశాల విద్యార్థులు మంచిగా చదివి ప్రయోజకులు కావాలని మున్సిపల్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, కనపర్తి శ్యామల కోరారు. శనివారం స్థానిక అంబేద్కర్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసింది. వరకూటి దావీదు, పుష్ప రాఘవమ్మ జ్ఞాపకార్థం మేరిఏసుపాదం, చంద్రశేఖర్ ల సౌజన్యంతో నోటుపుస్తకాలు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ చైర్మన్, ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి వీమేరిఏసుపాదం, జిల్లా కార్యదర్శి తాడిఅంజలి, కన్నెకంటి కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీనాయక్, ఉపాధ్యాయులు రామానజాచార్యులు, లావణ్య, షబానా బేగం, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలకు నిధులు లేక కష్టాలు

**- పట్టించుకోని పాలకులు**

కల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త:




రైతు వేదికల నిర్వహణకు నిధులు లేక ఆ శాఖ అధికారులు ఏవో మరియు ఏఈవోలు ఇబ్బందులు పడుతున్నారు. నిధులు రాక ఏఈవోలు జేబులు ఖాళీ .బకాయిల కోసం ఎదురుచూపులు. కల్లూరు మండల పరిధిలోని 7 రైతు వేదికలలో నిర్వహణకు నిధులు లేక రాక బకాయిల భారంతో వ్యవసాయ శాఖ ఏవో, ఏఈవోలు పలు ఇబ్బందులు పడుతున్నారు. రైతు వేదికల్లో మంచినీరు సౌకర్యం, స్వీపర్, విద్యుత్ బిల్లులు ,తదితర సౌకర్యాలకు నిధులు లేక విధులు నిర్వహించడం కష్టంగా ఉందని వ్యవసాయ విస్తరణ అధికారులు పేర్కొంటున్నారు. రైతు వేదికల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడం కొరకు మంచినీళ్ల, టీలు, కరెంటు చార్జీలు ,రైతు వేదిక శుభ్రం చేయటం, లాంటి వాటికి ప్రతి సంవత్సరం నిధులు మంజూరు కావాల్సి ఉండగా గత మూడు సంవత్సరాల నుండి నిధులు రానందున ఏఈఓ ల జేబులు ఖాళీ అవుతున్నట్లు వారు పేర్కొంటున్నారు .మండల పరిధిలోని కొర్లగూడెం, బత్తులపల్లి, ముచ్చవరం, కల్లూరు, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి , చంద్రుపట్ల, ఆయా క్లస్టర్లలో 7000 ఎకరాలకు సంబంధించిన రైతులకు పలు సలహాలు సూచనలు పంటల యాజమాన్య పద్ధతులను వివరించేందుకు ఆయా క్లస్టర్లలో రైతు వేదికలలో సభలో సమావేశాలు నిర్వహణకు రైతు వేదికలను ఏర్పాటు చేశారు గత మూడు సంవత్సరాలుగా నిధులు రాక నిర్వహణ కష్టంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొంటున్నారు కనీసం సంవత్సరంలో వానాకాలం మూడు నెలల సమయంలో అయినా సీజన్ కాలము అయినందున నిధులు మంజూరు చేస్తే బాగుంటుందనివారు పేర్కొంటున్నారు. కొన్ని సంవత్సరాలుగా రైతు వేదికల నిర్వహణకు నిధులు రాక భారంగా ఉందని ఆ శాఖ అధికారులు వివరిస్తున్నారు. 2022 వరకు నిధులు మంజూరయ్యాయని తర్వాత మంజూరు కాలేదని అధికారులు సూచిస్తున్నారు. నిధులు రాక విధులు నిర్వహించాలంటే కష్టతరంగా ఉందని వారు పేర్కొంటున్నారు .మండల పరిధిలోని పలు రైతు వేదికల్లో ఏఈవోలు బకాయిల భారంతో ఇబ్బందులు పడుతున్నట్లు వారు వివరిస్తున్నారు. మండల పరిధిలోని వానాకాలం సీజన్లో నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని పేర్కొంటున్నారు .ఒక్కో రైతు వేదికలో విధులు నిర్వహించాలంటే సుమారుగా 60,000 ఖర్చు అవుతుందని అట్టి ఖర్చును భరించలేక ఇబ్బందులు పడుతున్నామని రైతులతో చెప్పి వాపోతున్నారు. ఈ విషయమై ఏవో ను వివరణ కోరగా నిధులు రాక ఇబ్బందులు పడే విషయమై వాస్తవమేనని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని నిధులు రాగానే రైతు వేదికల నిర్వహణ ఖర్చులన్నీ జమ చేస్తామని వారు తెలిపారు.




## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

కల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త



కల్లూరు మండల సమైక్య నందు రైతు వేదికలో సీఎం ప్రోగ్రాం గురించి గౌరవ ఎంపీడీవో ఆధ్వర్యంలో మొబలైజేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ నెల 30న జరిగే ప్రోగ్రామ్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి డిపిఎమ్, ఎంపీడీవో, ఏవో ఏపీవో, ఈసీ, ఏఈఓ లు, సెక్రటరీలు, టి ఏ లు, ఎఫ్ ఏ లు, సీసీ లు, అకౌంట్వ్ ఓప లు, విఓ అధ్యక్షురాలు హాజరు అయ్యారు.

## మాజీ ఎమ్మెల్యే వంగా సుబ్బారావు గౌడ్ మృతి పట్ల సండ్ర సంతాపం

పెనుబల్లి, జూన్ 27, ప్రభాతవార్త:



ఇల్లందు మాజీ శాసనసభ్యులు (1972-78), గోపా (గోపా వ్యవస్థాపకులు వంగా సుబ్బారావు గౌడ్ (90) మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ,సామాజిక నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి అంత్యక్రియలు నేటి ఉదయం 10 గంటలకు పెనుబల్లి మండలంలోని స్వగ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సింగరేణిలో రిలే నిరాహార దీక్షకు సిద్ధమవుతున్నకోల్ మైన్స్ ఆఫీసర్స్....

**సత్తుపల్లి జూన్ 27 ప్రభాతవార్త:** సింగరేణి వ్యాప్తంగా అధికారుల సమస్యలు పరిష్కారం కోసం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలుచేయటానికిసిద్ధమవుతున్నారు. ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలు ,అధికారుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి వ్యాప్తంగా కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమ డిమాండ్లు సాధనకై సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షకు అధికారులుసన్నద్ధమవుతున్నారు. జీతాల్లో అప్ గ్రేడేషన్ జీతం లో భాగమైన పిఆర్సి చెల్లింపులు సాధన కోసం, పారదర్శకమైన ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని, సింగరేణి కి రావాల్సిన బకాయిలను చెల్లించాలని, తదితర డిమాండ్లతో తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, అధికారులు తమ హక్కుల సాధన కోసం అందరం ఐక్యంగా కలిసి సాధించుకోవాలని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.



## (ఎస్ఐఆర్ సర్) సర్వే ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే

కారేపల్లి జూన్ 27 (ప్రభాతవార్త)

అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా నష్టపోకుండా జాగ్రత్తగా సర్వేలు నిర్వహించాలని ఎమ్మెల్యే!!!రాందాస్ నాయక్ బిఎల్ఓలకు సూచించారు.భాగ్యనగర్ తండా పర్యటనలో ఉన్న రాందాస్ నాయక్ సర్ సర్వే ప్రక్రియను పరిశీలించారు.బిఎల్ఓ లు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తప్పులు లేకుండా నింపి మరల దరఖాస్తులను ఇంటికి



వచ్చినప్పుడు బిఎల్ఓలకు అందజేయాలని అన్నారు.సవరణలు చేర్పులు,మార్పులు ఉన్నా సరే ఇచ్చిన ఫారంలో సరిదిద్దుకోవచ్చని తెలిపారు.ఓటరు నమోదు ప్రక్రియలో కార్యదర్శులు,బిఎల్ఏలు అత్యంత జాగ్రత్తగా సవరణ ప్రక్రియను నిర్వహించాలని అన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును కోల్పోకుండా ఈ సర్వేకి సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు,పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పార్టీ నాయకులు భీముడు,భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్,గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్,కారేపల్లి సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ )సూర్య తండా సర్పంచ్ బానోత్ రాందాస్,భగవాన్ దాస్,సుధాకర్, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన ఉండాలి.

**.స్పెషల్ మొబైల్ కోర్ట్ మెజిస్ట్రేట్ బక్కెర నాగలక్ష్మి**

కూసుమంచి, జూన్ 27 (ప్రభాతవార్త) :

విద్యార్థిదశనుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని స్పెషల్ మొబైల్



కోర్ట్ మెజిస్ట్రేట్ బక్కెర నాగలక్ష్మి ్మ విద్యార్థులకు సూచించారు. శనివారం కూసుమంచి మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఖమ్మం లీగల్ సెల్ ఆధ్వర్యంలో 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్, పోక్సో, డ్రగ్స్, బాల్యవివాహాలు, ఇంకా అనేక చట్టాలగురించి వివరించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో నేడు జరుగుతున్న ప్రతి దాడులు వాటి వెనుక ఉన్న చట్టాలు మహిళలకు, పిల్లలకు, వయస్సు మళ్లినవారికి ఏవిధంగా న్యాయం చేకూర్చేవిధంగా చట్టం రూపొందించబడిందో వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎస్సై నాగరాజు, జిల్లా లీగల్ సెల్ న్యాయవాది దేవరకొండ కళ్యాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, సర్పంచ్ కొండ క్రిష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రైతు ఆశీర్వాద సభ ను విజయవంతం చేయండి

**ప్రతీ ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి సభకు పిలవండి**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు**

నేలకొండపల్లి, జూన్ 27 (ప్రభాతవార్త):



ఈ నెల 30 న జగన్నాథపురం లో జరిగే రైతు ఆశీర్వాద సభ ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, కార్యదర్శులు, గ్రామదీపికలు, వివిధ శాఖల అధికారులతో సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ సీఎం పాల్గొననున్న సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన చెప్పారు. ఈ నెల 28, 29 న జరిగే 150 స్టాళ్లతో ఎగ్జిబిషన్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలం లోని ఐకేపీ నుంచి 90 బస్సులలో 4,500 వేల మంది మహిళ సంఘల సభ్యులు తరలిరావాలని ఆయన చెప్పారు. విస్తృత ప్రచారంలో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి సభ కు రావాలని ఆహ్వానించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఐకేపీ ఏపీయం సురేంద్ర బాబు, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, మండల వ్యవసాయాధికారి యం.రాధ, గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ

**నిరుపేద షాబీర్ కుటుంబానికి చేయూత.. రూ.10 వేల అందజేత**

కారేపల్లి జూన్ 27 (ప్రభాతవార్త

సింగరేణి గ్రామంలోని నిరుపేద షాబీర్ కుటుంబం ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మేదర వీర ప్రతాప్ (టోనీ) మానవతా దృక్పథంతో స్పందించారు. తన వంతు సామాజిక బాధ్యతగా ఆ కుటుంబానికి రూ.10,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని నిరుపేదలు, అవసరమైన కుటుంబాలకు తనవంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం అందించాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ అందించిన ఆర్థిక సహాయానికి కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, కష్టకాలంలో అండగా నిలిచిన మేదర వీర ప్రతాప్ (టోనీ)కి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా సర్పంచ్ సేవా భావాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల ప్రెసిడెంట్ షేక్ తాజుద్దీన్, ప్రముఖ వ్యాపారవేత్త సురేందర్ మణియార్, జకియా మతీన్ వార్డ్ మెంబర్ ఎండీ యాకుబ్ అలీ, యాకూబ్ పాషా, సిరాజుద్దీన్, అప్సర్, రియాజ్, అజమ్, జావేద్, సికిందర్, కబీర్ మేదరి వెంకన్న, కిరణ్, ఎస్కే షఫీ మరియు స్థానికులు పాల్గొన్నారు.



## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

కామేపల్లి, జూన్ 27 (ప్రభాతవార్త):

ఈనెల 30న మధిర నియోజకవర్గం చింతకాని మండలం మత్తేవల్లి క్రాస్ రోడ్డు వద్ద జరిగే రైతు ఆశీర్వాద సభకు భారీగా రైతులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కోరారు.కామేపల్లి మండలం పండితాపురం లో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు హాజరవుతారని రాష్ట్రంలో ఎప్పుడు ఎక్కడ జరగనంతగా ఈ సభ ప్రతిష్టాత్మకంగా జరుగుతుందని తెలియజేశారు.సభ జరగడానికి ముందు రెండు రోజులు వ్యవసాయ స్టాల్స్ కూడా ఏర్పాటు చేసి రైతు లకు వివిధ రకాల యంత్రాలు విత్తనాల పై వ్యవసాయ రంగానికి సంబంధించిన శాస్త్ర సాంకేతిక విషయాల పై శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పిస్తారని అ న్నారు.రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్ష పాతి అని వ్యవసాయ సంక్షేమానికి అ నేక కార్యక్రమాలు చేపట్టిందని.బిఆర్ఎస్ హయాంలో మాదిరిగా రైతు భరోసా లో పుట్టలు,గుట్టలు పనికిరాని భూములకు ఇచ్చి డబ్బులు దుర్వినియోగం చేసినట్టు చేయకుండా అన్యాయానికి అక్రమాలకు తావు లేకుండా చేసి,సన్నకారు చిన్నకారు రైతులకు మరింత మేలు



చేస్తుందని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా బోనస్ డబ్బులు ఇచ్చి నిజంగా కష్టపడి పంటలు పండించిన రైతులకు మాత్రమే మేలు చేస్తున్నదని అన్నారు.ఈ బోనస్ విషయం లో కౌలు రైతులు కూడా మేలు జరుగు తుందని తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు 73 లక్షల మంది రైతులు ఖాతాలో భరోసా ద బ్బులు పడబోతున్నాయని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో మొక్కజొన్నల కొనుగోలు విషయంలో అనేక రకాల ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు నష్టం జరగకుండా అత్యధిక సంఖ్యలో కొనుగోలు చేశారని తెలిపారు.అమెరికా,ఇరాన్ యుద్ధ నేపథ్యంలో యూరియా రావడం చాలా ఇబ్బందిగా ఉన్నప్పటికీ కూడా రాష్ట్ర రైతాంగానికి యూరియా సప్లై లో ఇ బ్బందులు రాకుండా చేశామని,రైతులు యూరియా విషయంలో కూడా అపోలు పడవద్దని సరిపడా దొరుకుతుందని, నకి లీఎరువులు విత్తనాలమ్మే సంస్థల డీలర్ల పై పిడి యాక్ట్ కింద కేసులు కూడా పెడతామని హెచ్చరించారు.బిఆర్ఎస్ హయాంలో హిట్లర్ పాలన అని మాది ప్రజాపాలనని అన్నారు.ఈ సమావేశంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ షేక్ ఫతే మహమ్మద్. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, పిఎసిఎస్ కొండాయిగూడెం అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు,మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్లా మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు లక్ష్మీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డెంటల్ శానిటేషన్ కిట్స్ పంపిణి

నేలకొండపల్లి, జూన్ 27 (ప్రభాతవార్త):

ఆరెగూడెం, నేలకొండపల్లి గ్రామాల లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శనివారంనేలకొండపల్లి గ్రామం చెందిన ఎన్నారై కుదరవల్లి రామ్ 400 డెంటల్ శానిటైజ్ శానిటేషన్ కిట్స్ ను పంపిణీ చేశారు. అమెరికాలో చదువుకుంటున్న ఎన్నారై కుదరవల్లి రామ్ పార్ట్ టైం జాబ్ చేస్తూ ఆఆదాయంతోరైస్ అండ్ సర్వో ఆర్గనైజర్ కింద శానిటైజ్ శానిటేషన్ కిట్స్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు, ఎన్నారై కుదరవల్లి రఘురాం, గ్రామ ప్రముఖులు కొమ్మినేని భాస్కరరావు, ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యారంగానికి సర్కారు పెద్దపీట

**రూ.2.25 కోట్లతో గురుకుల కళాశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు : మంత్రి పొంగులేటి**

**రూ.6.75 కోట్లతో ఊటవాగు తండా చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ**





**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త**

రాష్ట్రంలో విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగర పరిధిలోని దానవాయిగూడెం టీజీఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్ బాలికల జూనియర్ కళాశాలలో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరమత్తుల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రభుత్వ గురుకులాల్లో చదువుకునే పేద కుటుంబాల విద్యార్థులకు అత్యుత్తమ బోధనతో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సాధారణంగా పరిపాలనా అనుమతులు వచ్చినా పనులు ప్రారంభం కావడానికి, పూర్తి కావడానికి ఏళ్ల సమయం పడుతుందని.. కానీ, ఈ కళాశాలలో అధికారులు, ప్రిన్సిపాల్ సమన్వయంతో పనులను వేగవంతం చేయడం అభినందనీయమన్నారు. పాఠశాలను తమ సొంత ఇంటిలా భావించి అభివృద్ధికి శ్రమిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. డైట్, కాస్మెటిక్ ఛార్జీల పెంపుతో అండగా నిలిచాం... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గురుకుల విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం మేర పెంచి పేద తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించామన్నారు. విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని, ఈ గురుకులాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. రాబోయే 15 రోజుల్లో కళాశాల ప్రాంగణం, క్రీడా మైదానాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అదనపు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఊటవాగు తండా వద్ద చెక్‌డ్యాం నిర్మాణానికి శంకు స్థాపన.. అనంతరం ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు, తీర్థాల గ్రామాల సమీపంలోని ఊటవాగు తండా వద్ద రూ. 6.75 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న చెక్ డామ్ పనులకు మంత్రి పొంగులేటి భూమిపూజ చేశారు. ఈ ప్రాంత రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బీ ఈఈ బషీర్, కళాశాల ప్రిన్సిపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయండి

**జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**

**కొత్తగూడెం, జూన్ 27 ప్రభాతవార్త**

జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఆదివారం నుండి ప్రారంభమయ్యే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్‌ఆదేశించారు. శనివారం నిర్వహించిన జూమ్ సమీక్ష సమావేశంలో పల్స్ పోలియో, కార్యక్రమం పై జిల్లా వైద్యాధికారులు, సిబ్బందికు కీలక సూచనలు చేశారు. జిల్లాలో మొత్తం 98, 818 మంది 05 సంవత్సరంలోపు పిల్లలకు పోలియో చుక్కలు ఇవ్వడం జరుగుతుంది. మొత్తం925 బూత్‌లు, 38 ట్రాన్సిట్ పాయింట్లు, 1001 టీములు ఏర్పాటు చేయడం జరిగింది. పల్స్ పోలియో కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయడం, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో బ్యానర్ను కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాకేష్, డాక్టర్ ప్రతాప్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి ్ర, సిహెచ్‌ఓ నాగభూషణం హెచ్ ఇ వో రాంప్రసాద్, రామారావు, హరికృష్ణ , ప్రియా నర్సింగ్ ఆఫీసర్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాటానికి సిద్ధం కండి

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్**

**సీఎం రేవంత్ ఢిల్లీకి కప్పం కట్టడానికే పరిమితం**

**భద్రాచలంలో మళ్లీ గులాబీ జెండా ఎగురుతుంది: ఎమ్మెల్సీ తాత మధు**

**కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్**





**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :**

తెలంగాణ సాధన కోసం నాడు ఏ విధంగానైతే ప్రణాళికాబద్ధంగా పోరాటం చేశామో, నేడు ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కార్యకర్తలు మరో పోరాటానికి సిద్ధం కావాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. భద్రాచలంలో శనివారం నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాయ మాటలు, అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సగం పాలన కూడా పూర్తి కాకముందే చతికిలపడిందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వ మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు జవాబు దారీగా ఉండాల్సింది పోయి, ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టేందుకే పరిమితమయ్యారని ఆరోపించారు. కేవలం తన పదవిని కాపాడుకోవడమే లక్ష్యంగా ఆయన పావులు కదుపుతున్నారని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల రాష్ట్రవ్యాప్తంగా కరువు కరాల నృత్యం చేస్తోందని, పేదలు సమస్యలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపించామని, మళ్లీ కేసీఆర్ సారే వస్తేనే తమ బతుకులు మారుతాయని ప్రజలు అంటున్నారని, రాబోయేది మళ్లీ గులాబీ ప్రభుత్వమేనని ఆయన జోస్యం చెప్పారు.

**- నమ్మకద్రోహులకు రాజకీయాల్లో స్థానం లేదు - ఎమ్మెల్సీ తాత మధు**

భద్రాచలంలో బిఆర్ఎస్ తరఫున గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వైఖరిని ఎమ్మెల్సీ తాత మధు తీవ్రంగా తప్పుపట్టారు. ఆయన ఎలాంటి జిత్తులమారి నక్కో అన్ని వర్గాల ప్రజలకు అర్థమైందని, ఆయనకు ఇదే చివరి ఎన్నికని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్లు కూడా దక్కవని, ఈ విషయం తెలిసినే ఆయన ముందస్తు జాగ్రత్తగా అన్నీ సర్దుకుంటున్నారని ఆరోపించారు. భద్రాచలం ఎప్పటికీ బిఆర్ఎస్ అడ్డానేనని, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**- కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పోరాడాలి - ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి**

ప్రభుత్వ కార్యక్రమాలను నిశితంగా పరిశీలిస్తూ, ఓటు నమోదు సరళిపై బిఆర్ఎస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ సూచించారు. బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీ సూచనలను తప్పక పాటించాలన్నారు. ప్రస్తుతం పార్టీ పునర్నిర్మాణం జరుగుతోందని, త్వరలోనే అన్ని కమిటీలను వేసి కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి, ఈ దగాకోరు ప్రభుత్వ వైఫల్యాలను వీధివీధికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్, నాయ కులు మానే రామకృష్ణ, గొడవర్తి నరసింహ ామూర్తి, బోదెబోయిన బుచ్చయ్య, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, గంప రాంబాబు, పెనుమల్లు రామ కృష్ణారెడ్డి, దొడ్డి తాతారావు, కనితి రాముడు, రావులపల్లి పృద్వి, ఆకోజు సునీల్ కుమార్, కోటగిరి ప్రమోద్ కుమార్, రేపాక పూర్ణ చంద్రరావు, అయినవోలు పవన్ కుమార్, కావూరి గోపి, తెల్లం లక్ష్మీనారా యణలతో పాటు నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీల మాజీ సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగి అల్చల్ అనే వార్తపై స్పందించిన జిల్లా అధికారులు

**వివరాలు సేకరించిన ఇంటిలిజెన్స్ అధికారులు...**

**ఉన్నతాధికారులకు నివేదిక అందజేత..**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగి వ్యవహరిస్తున్న తీరుపై ప్రభాతవార్త ప్రచురించిన కథనంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగులను పిలిపించి విచారించారు. వార్త కథనంపై జిల్లా ఇంటెలిజెన్స్ అధికారులు వివరాలు సేకరించినట్లు విశ్వాసనీయ సమాచారం. అయితే పత్రికలో కాంట్రాక్టు ఉద్యోగి హల్చల్ కథనం రాగానే గతంలో అతని ద్వారా ఇబ్బందులకు గురైన పలువురు ఉద్యోగులు ప్రభాతవార్త ప్రతినిధికి ఫోన్ చేసి వివరాలు అందించారు. అదేవిధంగా గతం లో పలు ఎన్జీవోలను బెదిరించిన విషయంపై ఎన్జీవో ప్రతినిధులు ప్రభాతవార్తకు వివరాలు అందించారు. అతని వ్యవహారం పై ఆ శాఖ ఉద్యోగులు చర్చించుకున్నారు. రెగ్యులర్ ఉద్యోగులను కాదని కాంట్రాక్టు ఉద్యోగికి కీలక పనులు అప్పగించడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ వ్యవహారం కొనసాగుతుందని, ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని పేరు చెప్పడానికి ఇష్టపడని కొంతమంది ఉద్యోగులు బాటంగానే పేర్కొన్నారు. పత్రికలో వచ్చిన విషయాలు యదార్థమైనవని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేస్తే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని వారు తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులను కాదని కాంట్రాక్టు పద్ధతుల పనిచేసే ఉద్యోగి పట్ల అన్నసాధికారులకు మక్కువ చూపించడం పట్లనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు కాంట్రాక్టు ఉద్యోగి పై ఆరోపణలు అవాస్తవం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎయిడ్స్ విభాగంలో పనిచేసే ఒక కాంట్రాక్టు ఉద్యోగి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు బ్లడ్ బ్యాంకులు ఇతర చోట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వచ్చిన వార్తలు వాస్తవం లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు అదేవిధంగా కార్యాలయ సమయంలో కాకుండా మిగతా సమయంలో సదరు ఉద్యోగి చేసే పనులలో తమకు సంబంధం లేదని వివరించారు